RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 12 ఏప్రిల్ 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:264

## త్యాగం, సేవ కాంగ్రెస్ లక్షణాలు.. మహేష్ కుమార్ గౌడ్.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 11 04 2026** ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా కు వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మొదట గట్టమ్మ కు ప్రత్యేక పూజలు చేసి భారీ ర్యాలీతో లీలా గార్డెన్ కు చేరుకున్నారు.లీలా గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పీసీసీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలోనే కాక ప్రపంచంలో అత్యంత చారిత్రాత్మకమైన పార్టీ అని అన్నారు. పార్టీ శాశ్వతమని, ప్రభుత్వాలు వస్తూ పోతాయని తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కార్యకర్తల కష్టం కీలకమని గుర్తుచేశారు. రాష్ట్రంలో గత పాలనలో భారీ అప్పులు పెరిగినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు వెళు న్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పథకాలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని చెప్పారు. ములుగు జిల్లాలో ట్రైబల్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, దేవాదుల ప్రాజెక్టు అభివృద్ధి వంటి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ త్యాగానికి ప్రతీక అని పేర్కొంటూ, సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని వదులుకున్న ఉదాహరణను గుర్తుచేశారు. పదవుల కోసం కాకుండా సేవ కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన వల్ల రాష్ట్రానికి భారీ అప్పులు మిగిలాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు బయటపడ్డాయని ఆరోపించారు. బీజేపీపై కూడా విమర్శలు చేస్తూ, ప్రజలకు వాగ్దానాలు అమలు కాలేదని అన్నారు.

### తప్పుడు మాటలు మాట్లాడితే చెప్పు తెగుద్ది-మంత్రి సీతక్క....



ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ పదవులు పొందడం కంటే పార్టీకి పని చేయడం ముఖ్యమని స్పష్టం చేశారు. పార్టీ లో పని చేసిన వారికే గుర్తింపు ఉంటుందని, పని చేయని వారు కనుమరుగవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే పార్టీ అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం ప్రజల మధ్యే ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కష్టపడి పనిచేసిన నాయకులకే ఉన్నత పదవులు వస్తాయని, అందుకు ఉదాహరణగా మహేష్ గౌడ్ ఎదుగుదలను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని సీతక్క ఆరోపించారు. గత పదేళ్లలో తెలంగాణను తమ సొంత ఆస్తిగా భావించిన నాయకులు ఇప్పుడు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని విమర్శించారు. ఆధారాలు లేకుండా మాట్లాడితే సహించం. తప్పుడు మాటలు మాట్లాడితే చెప్పు తెగుద్ది అంటూ తీవ్ర హెచ్చరిక చేశారు. అవసరమైతే కోర్టులకు వెళ్లి పరువు నష్టం దావాలు వేస్తామని తెలిపారు. ఇప్పటికే కొంతమందిపై సైబర్ క్రైమ్ కేసులు కూడా నమోదు చేసినట్లు వెల్లడించారు. అంగన్వాడీ సిబ్బందికి ఫోన్ల కొనుగోలు విషయంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలను ఆమె ఖండించారు. కేంద్రం సూచించిన నిబంధనల ప్రకారం పారదర్శకంగా టెండర్ ప్రక్రియ నిర్వహించామని చెప్పారు. మొదట 14,000 రూపాయల కోట్ వచ్చినప్పటికీ దాన్ని రద్దు చేసి, చివరకు 11,650 రూపాయలకు ఫోన్లు కొనుగోలు చేశామని వివరించారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు లెక్కలు చెబుతున్నాయని అన్నారు. బస్సు ఉచిత ప్రయాణం, మహిళలకు రుణాలు, రైతులకు మద్దతు వంటి పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటిపై దుష్ప్రచారం జరుగుతోందని ఆమె తెలిపారు. ప్రజలు సంతోషంగా ఉంటే ప్రతిపక్షాలకు అసహనం పెరుగుతోందని విమర్శించారు. మేడారం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులపై వచ్చిన విమర్శలను సీతక్క కొట్టిపారేశారు. గద్దెల వద్ద జరిగిన ప్రమాదాన్ని రాజకీయంగా వాడుకోవడం సరికాదని పేర్కొన్నారు. పనుల్లో లోపం ఉంటే సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తప్పుడు ప్రచారాన్ని గట్టిగా ఎదుర్కొని పార్టీ ప్రతిష్టను కాపాడాలని సీతక్క పిలుపునిచ్చారు. ఎవరైనా అసత్య ఆరోపణలు చేస్తే వెంటనే స్పందించాలి, అవసరమైతే కేసులు పెట్టాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మా పూలేకు సీఎం రేవంత్ నివాళులు



న్యూఢిల్లీ సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల సామాజిక న్యాయం, మహిళా విద్య కోసం వారు చేసిన విశేష కృషి అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సామాజిక సాధికారత కోసం పూలే స్ఫూర్తితో తెలంగాణలో సమగ్ర కుల గణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ వంటి అనేక నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, రోహిణ్రెడ్డి పాల్గొన్నారు.

### అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం నిరంతర కృషి ఉప ముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్ మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని నివాళులు అర్పించారు. పూలేరి ఆశయాలకు అనుగుణంగా, అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం మన ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తులు మళ్లీ ఏకమవ్వాలని చూస్తున్నాయి; బహుజనులందరూ ఐక్యంగా నిలిచి సామాజిక న్యాయం అందించే ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని అన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పు లక్ష్యంగా బడ్జెట్లో విద్యాశాఖకు 13.5% నిధులు కేటాయించి, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా అంతర్జాతీయ స్థాయి విద్య అందిస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో ?15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.

విద్యార్థుల సంక్షేమం కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. వారి ఆరోగ్యం, పోషణ దృష్ట్యా డైట్ చార్జీలను 40%, కాస్మోటిక్ చార్జీలను 200% పెంచాం. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్నాం. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తున్నామని అన్నారు.

బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలి. అలాగే, 2011 జనాభా లెక్కల ఆధారంగా మాత్రమే నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికికే ముప్పు వాటిల్లుతుంది. కుల గణనను ప్రాతిపదికన తీసుకోకుండా విభజన చేస్తే దక్షిణ రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని అయన అన్నారు. .

### పాతబస్తీలో రేషన్ బియ్యం పట్టివేత

హైదరాబాద్కాలా పత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రమణాస్పుర ప్రాంతంలో ఉన్న పీడీఎస్ బియ్యం గోదాం పై పౌర సరఫరాల శాఖ, కాలపత్తర్ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. పౌరసరఫరాల ఇన్స్పెక్టర్ మొహమ్మద్ అమీర్, ఫైరోస్ అబ్దుల్ జబ్బర్, నాలుగు క్వింటల పిడిఎఫ్ బియ్యం మరియు 13 క్వింటల్లా గోధుమలను స్వాధీనం చేసుకొని, పిడిఎస్బియ్యంమరియు గోధుమలను అక్రమంగా తరలిస్తున్న మొహమ్మద్ పాషా అనే వ్యక్తిని అరెస్టు చేశారు

## ప్రపంచ ఉగ్రవాద సూచీలో ప్రథమస్థానం పాకిస్థాన్‌దే!



ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద మరణాలు, దాడుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పడుతున్నప్పటికీ, పాకిస్థాన్లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ 2026లో పాకిస్థాన్ అగ్రస్థానంలో నిలవడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది అక్కడ ఉగ్రవాద సంబంధిత ఘటనల్లో ఏకంగా 1,139 మంది ప్రాణాలు కోల్పోయినట్లు శనివారం విడుదలైన ఒక నివేదిక వెల్లడించింది.

మొరాకోకు చెందిన జర్నలిస్ట్, పరిశోధకురాలు ఫాతిమా ఎల్ హాషిమి 'అమెరికన్ థింకర్' అనే ఆన్లైన్ మ్యాగజైన్లో ఈ విషయంపై విశ్లేషించారు. పాకిస్థాన్లో హింస ఒక సాధారణ విషయంగా మారిపోయిందని, ఇది దేశ భద్రతా వ్యవస్థ తీవ్రంగా క్షీణిస్తోందనడానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. పాక్లో ఉగ్రవాదం పెరగడం ఇది వరుసగా ఆరో ఏడాది అని ఆమె గుర్తుచేశారు. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంతగా మరణాల సంఖ్య పెరిగిందని తెలిపారు.

2025లో జరిగిన దాడుల్లో 74 శాతానికి పైగా, మరణాల్లో 67 శాతం ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలోనే నమోదయ్యాయని ఫాతిమా వివరించారు. ఈ ప్రాంతాల్లో పాలన, అభివృద్ధి లేకపోవడం వల్లే అంతర్గత సంఘర్షణలకు కేంద్రంగా మారాయని ఆమె అభిప్రాయపడ్డారు.

పాకిస్థాన్ ఉగ్రవాద నిరోధక వ్యూహం కేవలం సైనిక చర్యలకే పరిమితమైందని, పాలనాపరమైన సంస్కరణలు, తీవ్రవాదాన్ని నిరోధించే ఇతర చర్యలు బలహీనంగా ఉన్నాయని ఫాతిమా విమర్శించారు. కేవలం సైనిక బలంతో కాకుండా రాజకీయ స్పష్టత, సమర్థవంతమైన పాలన, పొరుగు దేశాలతో (ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్తో) సత్సంబంధాలు వంటి చర్యలు చేపడితేనే పాకిస్థాన్లో శాంతి నెలకొంటుందని ఆమె స్పష్టం చేశారు.

## ఐలాపూర్ భూకబ్జాపై హైకోర్టు స్టే లేదు: కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్ తెలంగాణ ఐలాపూర్ భూకబ్జాపై హైకోర్టు స్టే లేదు కమిషనర్ రంగనాథ్సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం ఐలాపూర్లో శనివారం జరిగిన హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైకోర్టు స్టే ఇచ్చిందన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. ముఖీమ్ అనే వ్యక్తి ప్రభుత్వ భూములను ఆక్రమించి 2006లో నిర్మించిన ఫాంహౌస్ను కేంద్రంగా చేసుకుని సుమారు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడని రంగనాథ్ వివరించారు. "ఐలాపూర్ అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైకోర్టు ఎలాంటి స్టే ఇవ్వలేదు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ జరిగిన నిర్మాణాలను మాత్రమే మేము తొలగించాం. సామాజిక మాధ్యమాల్లో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమంగా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేసినట్లు తెలిపారు.

# ప్రజాబలం

**12 ఏప్రిల్ 2026 ఆదివారం**


## అన్ని రంగాలపై యుద్ధప్రభావం

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు కేవలం భౌగోళిక రాజకీయాలకే పరిమితం కాలేదు. అవి గ్లోబల్ సప్లై చైన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. యుద్ధం అనేది మానవ సమాజానికి అత్యంత ప్రమాదకరం. చరిత్రలో జరిగిన ప్రపంచ యుద్ధాలు అపార నష్టాన్ని మిగిల్చాయి. యుద్ధం వల్ల కేవలం రెండు దేశాలకే కాదు, మొత్తం ప్రపంచానికే కోలుకోలేని నష్టం జరిగి ఆర్థిక సంక్షోభంలోకి అనివార్యంగా నెట్టబడతాయి. యుద్ధం వల్ల జరిగే ప్రధాన నష్టం ప్రాణనష్టం. లక్షలాది మంది సైనికులు, సాధారణ ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతారు. అనేక కుటుంబాలు తమ బంధువులను కోల్పోయి దుఃఖంలో మునిగిపోతాయి. రెండోది ఆర్థిక నష్టం. యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. పరిశ్రమలు, వ్యవసాయం నిలిచిపోతాయి. ప్రభుత్వాలు రక్షణ ఖర్చుల కోసం భారీగా నిధులు ఖర్చు చేయాల్సి వస్తుంది. మూడవది మౌలిక సదుపాయాల నష్టం. యుద్ధ సమయంలో రహదారులు, వంతెనలు, భవనాలు ధ్వంసమవుతాయి. విద్యుత్, నీటి సరఫరా వంటి అవసరమైన సేవలు నిలిచిపోతాయి. నాలుగోది శరణార్థుల సమస్య. యుద్ధం కారణంగా ప్రజలు తమ ఇళ్లను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఫలితంగా ఇరాన్?లో ఇప్పటికే ప్రజలు సంక్షోభంలో బతుకుతున్నారు. ప్రపంచ చమురు వాణిజ్యంలో 20 శాతం, భారతదేశ ముడి చమురు దిగుమతుల్లో 50 శాతం వాటా కలిగిన హోర్మూజ్ జలసంధి ప్రస్తుతం ఒ ప్రమాదకరమైన మలుపులో ఉంది. జల సంధి అధికారికంగా మూసివేయకపోయినా అక్కడ పెరిగిన ఇన్సూరెన్స్ రేట్లు, దాడులకు భయంతో షిప్పింగ్ కార్యాకలాపాలు స్తంభించిపోయాయి. దాదాపు 4500 భారతీయ ఎగుమతిదారులు, 1800 మంది దిగుమతిదారులు ఈ మార్గంపై ఆధారపడి ఉన్నారు. షిప్పింగ్ కంపెనీలు ఇప్పుడు వార్ రిస్క్ సర్ఛార్జ్, ఎమర్జెన్సీ ఫ్యూయల్ సర్ఛార్జ్ వంటి కొత్త పన్నులను విధిస్తున్నాయి. దీని వల్ల కంటైనర్ రవాణా ఖర్చు ఏకంగా రెండు వేల నుంచి మూడు వేల డాలర్ల వరకు పెరిగింది షిప్పింగ్ ఆలస్యం వల్ల వస్తువులు చేరడానికి పట్టే సమయంలో మరో పది నుంచి ఇరవై రోజులు పెరుగుతోంది. ఆసియాలోనే అతి పెద్ద ఆటోమొబైల్ విడిభాగాల మార్కెట్ అయిన ఢిల్లీలోని కశ్మీర్ గేట్‌లోని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ముడి చమురు ధరలు పెరగడం వల్ల ప్లాస్టిక్, రబ్బర్, ప్యాకేజింగ్ మెటీరియల్స్ ధరలు పెరిగాయి. మార్కెట్ నిపుణుల ప్రకారం విడిభాగాల తయారీ ఖర్చు 25 శాతం నుంచి 50 శాతం వరకు పెరిగింది. మరోవైపు ఇంధన ధరల పెరుగుదల వల్ల ఫ్యాక్టరీల్లో కార్మికులు స్వగ్రామాలకు తరలిపోతుండటంతో ఉత్పత్తి కుంటుపడింది. రబ్బర్ విడిభాగాల తయారీ ఖర్చు పది నుంచి 16 రూపాయలకి పెరగగా, ముడి చమురు ధరల పెరుగుదల వల్ల ప్లాస్టిక్ వస్తువుల ధరలు రెట్టింపు అవుతున్నాయి. దీనికి తోడు హుర్మూజ్ జలసంధి వద్ద సుమారు 2,300 పెట్రోలియం కంటైనర్లు నిలిచిపోవడం వల్ల సప్లై పూర్తిగా దెబ్బతింది. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి తయారీదారులు ధరలను పెంచడం అనివార్యమని ప్రకటించారు. ముడిసరుకుల ధరలు పెరగడం వల్ల కార్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు ఐదు శాతం నుంచి ఆరు శాతం వరకు పెరగనున్నాయి. మెర్సిడెస్ బెంజ్, ఆడి వంటి సంస్థలు ఇప్పటికే రెండు శాతం ధరల పెంపును ప్రకటించాయి. షూస్, ప్లాస్టిక్ ఆధారిత దుస్తుల ధరల 8 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. వాహన తయారీ సంస్థలు పాండమిక్ సమయంలో చేసినట్టుగానే క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. అల్యూమినియం, కాపర్, ఎలక్ట్రానిక్ విడిభాగాల కోసం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే మార్గాలను అన్వేషిస్తున్నాయి. అయినప్పటికీ భారత్ విడిభాగాలు దిగుమతుల్లో చైనా వాటా 30 శాతంగా ఉంది. జర్మనీ, దక్షిణ కొరియా నుంచి కూడా దిగుమతులు పెరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల నియంత్రణ అనేది తయారీదార్లకు ఒక సవాల్‌గా మారింది. నేటి పరిస్థితులు చూస్తుంటే 1970 నాటి అంతర్జాతీయ సంక్షోభాన్ని గుర్తు తెస్తుందని నిపుణులు చెబుతున్నారు. కేవలం చమురు మాత్రమే కాదు, టైల్స్, పేపర్, పెట్రోకెమికల్ ఉత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. పశ్చిమాసియాలో జరుగుతున్న ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం గత నెల రోజులుగా తీవ్రస్థాయిలో కొనసాగుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. యుద్ధంపై అమెరికా ఇప్పటికే 27 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. యుద్ధానికి ప్రతి సెకనుకు 10,300 వేల డాలర్స్ ఖర్చు అవుతున్నాయి, ఆయుధాలకు, 320మిలియన్, విమానాలకు 245 మిలియన్, నేవీకి 155 మిలియన్, రక్షణ వ్యవస్థకు 95 మిలియన్ డాలర్లు, దీనివలన భవిష్యత్ లో అమెరికా ఎదుర్కొనే సంక్షోభం గ్రహించి అమెరికా చరిత్రలో తొలిసారి 50 రాష్ట్రాలలో 'నో కింగ్ నో వార్' నినాదంతో లక్షలాది ప్రజలు నిరసన వ్యక్తం చేశారు, ఇరాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు యుద్ధం ముగియాలని కోరుకుంటున్నాయి. కానీ అమెరికా అవలంబిస్తున్న విధానాల వలన యుద్ధం ఇప్పట్లో ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. హోర్మూజ్? జలసంధి తెరిచేందుకు ప్రయత్నిస్తే ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. నాటో కూటమిని ట్రంప్ మద్దతు కోరినా సానుకూల స్పందన లేదు. దీనితో అమెరికా దిక్కు తోచని పరిస్థితుల్లో కూరుకుపోయిందని అర్థమవుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ ఇతర గల్ఫ్ దేశాలు అనేక రకాల నష్టాలు ఎదుర్కొంటున్నాయి. తిరిగి కోలుకోవడానికి ఎన్ని ఏండ్లు పడుతుందో చెప్పలేం. అమెరికా సైనిక స్థావరాల మీద ఇరాన్ దాడులు చేయడం కొనగిస్తూనే వుంది. పైగా అమెరికాకు చెందిన 18 కంపెనీలపై దాడులు చేస్తామని హెచ్చరించడంతో లక్షలాది ఉద్యోగులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ ఇరాన్ పై నిరంతర దాడులు చేస్తోంది, అయితే యుద్ధంతో ఎలాంటి సంబంధం లేని భారతదేశం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. అన్ని రంగాలలో సంక్షోభం నెలకొంది. యుద్ధ ప్రభావంతో తగ్గిన నౌకల రవాణా వల్ల ముడి సరుకు దిగుమతి తగ్గి రెట్టింపు స్థాయిలో ధరలు పెరిగాయి. ఒక్క ఫార్మా రంగంలోనే మార్చినెలలో రూ. 5000 కోట్లు నష్టం జరిగింది అని అంచనా వేస్తున్నారు. చమురు, గ్యాస్ ధరల పెరుగుదల, ఆహార పదార్థాల కొరత, వలన సామాన్య ప్రజలకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తప్పని పరిస్థితి. వ్యవసాయ రంగంలో కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది,

## హైడ్రా చర్యలపై కాలనీ ప్రజల హర్షం

రంగారెడ్డి అమీన్ పూర్ లో ముఖీం ఆక్రమణలు పై హైడ్రా చర్యలు తీసుకోవడంతో స్థానికులు సంబరాలు చేసుకుంటున్నారు. తమ లే ఔట్ లను కబ్జచేసి అమ్మేసిన ముఖీం ఆక్రమణలు తొలగించినందుకు రాజగోపాలనగర్ కాలనీ బి ప్లాట్ల యజమానులతో పాటు విద్యుత్ ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ లేఔట్ ప్రతినిధులు, దన్యవాదాలు తెలిపారు. ఐలాపురం భూమిలో మా లే ఔట్లను కాపాడుకోవాలని కోర్టుకు వెళ్ళాం, కోర్టు తీర్పుకోసం ఎదురు చూస్తున్నాం. ఈలోగా ముఖీం అనే రౌడీ షీటర్ ఇక్కడ భూములన్నీ అమ్మేస్తున్నారని ఆరోపించారు.



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** సెంట్రల్ గురుద్వార ఎన్నికలలో అధ్యక్షులుగా ఎన్నికైనా సర్దార్ త్రిలోక్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేసిన ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్. ధన్‌రాజ్ భజన్ సింగ్ ,యోగేష్‌యాదవ్ తదితరులు

# అధికారం ఎవరికీ శాశ్వతం కాదు..
# రేవంత్ అహంకారానికి ప్రజలే బుద్ధి చెబుతారు

**అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు**

**ఫోర్త్ సిటీ ఒక పెద్ద డ్రామా.. తన కుటుంబ సభ్యులకు భూములు కట్టబెట్టేందుకు కుట్ర.**

**నిషేధిత భూముల జాబితాతో బ్లాక్ మెయిల్ రాజకీయాలు.**

**– బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



అన్ని వర్గాలను మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేదవాళ్ల భూములను అరాచకంగా గుంజుకుంటున్న అనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ చరిత్రలో ఒక చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని చీత్కరించే రోజులు తప్పకుండా వస్తాయన్నారు. రేవంత్ రెడ్డి పదవి దిగిపోయిన తర్వాత కనీసం పలకరించే నాథుడు కూడా ఉండడని, కానీ ఇదే రేవంత్ రెడ్డి తన అధికారాన్ని, పదవిని చూసుకొని అహంకారంతో ప్రవర్తిస్తున్నారన్నారు.

అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఆ విషయం మర్చిపోయి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలు ఖచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు.

ఈరోజు మున్సిపల్ ఎన్నికల అనంతరం దాదాపు రెండు నెలల పాటు అన్ని రకాల అన్యాయాలు, అక్రమాలు చేసిన తర్వాత ఇబ్రహీంపట్నం మరియు క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ గులాబీ జెండా ఎగిరిందన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వాళ్లు గెలిచిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ అక్రమంగా చైర్మన్ పదవులను తీసుకునేందుకు అనేక దురాగతాలకు పాల్పడిందని, అయితే చివరికి న్యాయం గెలిచిందని కేటీఆర్ అన్నారు.

ఈరోజు ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్, తాజాగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన చైర్‌పర్సన్, కౌన్సిలర్లను, సర్పంచ్‌లను సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే అరాచకాలను ఎదుర్కొని బలంగా నిలబడిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడు, పార్టీ యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డిని ప్రత్యేకంగా కేటీఆర్ అభినందించారు. మంచి నాయకత్వం, మొండితనం ఉన్న నాయకత్వం ఉంటే ఖచ్చితంగా ప్రజలు ఆదరిస్తారని ప్రశాంత్ ఈ ఎన్నికల్లో సాధించిన విజయం నిరూపించిందన్నారు.

ఇక రేవంత్ రెడ్డి ఫార్మా సిటీ పేరుతో భూముల దందా చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం సేకరించిన 14,000 ఎకరాల ఫార్మా సిటీ భూములను తిరిగి రైతన్నలకు ఇస్తామని చెప్పి వారితో ఓట్లు వేయించుకొని, ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో మోసం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు.

ఒకవైపు కోర్టులో ఫార్మా సిటీ ఉందని చెబుతూ, బయటకు వచ్చి అవే భూముల్లో ఫోర్త్ సిటీ కడతామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందన్నారు. ఆనాడు ఫార్మా సిటీ భూముల్లో అప్పటి సిఎల్పీ నాయకుడిగా ఉన్న భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా మిగిలిన మేధావులు పాదయాత్ర చేసి, "మాకు ఓటు వేస్తే మీ భూములు మీకు తిరిగి అప్పజెపుతాం" అని హామీ ఇచ్చారని, రెండున్నర సంవత్సరాల తర్వాత మరో 16,000 ఎకరాల అదనపు భూమిని రైతుల నుంచి గుంజుకొని ఫోర్త్ సిటీని, భారత్ ఫ్యూచర్ సిటీని కడతానని నాటకాలు ఆడుతున్నారన్నారు. కేవలం తన అనుచరులకు, తన కుటుంబ సభ్యులు సోదరులకి భూములు కట్టబెట్టడం కోసమే ఈ ఫ్యూచర్ సిటీ డ్రామాను రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందన్నారు.

ఉన్న సిటీనే పట్టించుకునే తెలివి రేవంత్ రెడ్డికి లేదు. ఉన్న సిటీలో దోమలు కుట్టి జనం చనిపోతుంటే పట్టించుకునే పరిస్థితి లేదు, అలాంటిది ఫ్యూచర్ సిటీ కడతానని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు.

ఫ్యూచరే లేని నాయకుడు మళ్లీ ఫ్యూచర్ సిటీ కడతా అంటే ప్రజలు నవ్వుతున్నారన్నారు.

గత ప్రభుత్వం కోహెడలో 178 ఎకరాల భారీ విస్తీర్ణంలో అతిపెద్ద పండ్ల మార్కెట్ కడతామని అంటే, వాటిని మళ్ళీ ఇప్పుడు రాచకొండ గుట్టలకో, రామోజీ ఫిలిం సిటీ అవతలకో పోవాలని చెప్పి ప్రభుత్వం చెబుతుందన్నారు. ఈ 178 ఎకరాలను అమ్ముకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

ఒకప్పుడు నిషేధిత భూముల జాబితాను తగ్గించి భూమి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత 16 లక్షలు ఉన్న నిషేధిత భూముల సంఖ్యను కోటి ఎకరాలకు పెంచి, అందరినీ బ్లాక్ మెయిల్ చేస్తూ భూముల దందా చేస్తోందని విమర్శించారు. ఈ నిషేధిత జాబితాను అడ్డు పెట్టుకొని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతూ భూముల దందా సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నారన్నారు.

అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు లొంగి అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని, రానున్న గవర్నమెంట్లో వారందరినీ గుర్తుంచుకొని మరీ తగిన విధంగా శిక్షిస్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల కోసం పని చేయాలని కేటీఆర్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి రాకతో కారు గేరు మారేనా?



హైదరాబాద్ గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ తో తన నలభై ఏళ్ల బంధాన్ని తెంచుకుని మరీ బీఆర్ఎస్ గూటికి చేరువవుతున్నారు. తెలంగాణ సీనియర్ రాజకీయ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి. అందులో భాగంగా శుక్రవారం ఆయన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఈ దృశ్యాలను చూసిన వారంతా..జీవన్ రెడ్డి రాకతో బీఆర్ఎస్ దశ మారుతుందా? అన్న దిశగా విశ్లేషిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుతం కొత్త జిల్లా కేంద్రంగా కొనసాగుతున్న జగిత్యాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జీవన్ రెడ్డి పేరుకు సీనియర్ మోస్ట్ నేత కిందే లెక్క. కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఏకంగా 14 బీఫారాలను అందించింది. అయితే ఆయన 14 సార్లు విజయం సాధించలేదు. కేవలం ఆరు సార్లు మాత్రమే గెలిచారు. మిగిలిన పర్యాయాల్లో ఆయన ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల్లోనూ ఆయన కొత్తగా వచ్చిన సంజయ్ కుమార్ చేతిలో ఓడిపోయారు. నాడు జీవన్ రెడ్డి కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేయగా,బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన సంజయ్ చేతిలో ఓడిపోయారు. అంటే,మొన్నటి ఎన్నికల్లో విజయం సాధించిన సంజయ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటే..ఓడిన జీవన్ రెడ్డికి బీఆర్ఎస్ ఆశ్రయంగా మారుతోంది. ఇక జీవన్ రెడ్డి బలగం విషయానికి వస్తే తన నియోజకవర్గంలో తనను తాను గెలిపించుకునే పరిస్థితి లేని జీవన్ రెడ్డి రాకతో బీఆర్ఎస్ ఏం లబ్ధి పొందుతుందని చాలా మంది విశ్లేషిస్తున్నారు. అంతేకాకుండా కావడానికి సీనియర్ నేతే అయినా జీవన్ రెడ్డి ఇప్పటి కొత్త తరం నేతలతో పోటీ పడే సత్తా లేదన్న రీతిలోనూ ఆసక్తికర విశ్లేషణలు సాగుతున్నాయి. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జీవన్ రెడ్డికి అత్యధిక ప్రాధాన్యం దక్కింది. వైఎస్ కు ఉన్న అత్యంత సన్నిహితుల జాబితాలో జీవన్ రెడ్డి కూడా ఒకరని చెప్పాలి. అప్పటిదాకా ఉమ్మడి ఏపీ మొత్తానికి కూడా పెద్దగా తెలియని జీవన్ రెడ్డి, వైఎస్ పుణ్యమా అని రాష్ట్రస్థాయి నేతగా ఎదిగారు. వైఎస్ కేబినెట్ లో సత్తా కలిగిన మంత్రిగా పేరు సంపాదించుకున్నారు. ఇక తన నియోజకవర్గ ప్రజల సమస్యల కోసం పోరాటంలో ఎంతదాకా అయినా వెళ్లే జీవన్ రెడ్డి వైఖరి అందరినీ ఆకట్టుకుందనే చెప్పాలి. వెరసి జీవన్ రెడ్డి క్లీన్ ఇమేజీ బీఆర్ఎస్ కు ఓ మోస్తరుగా ఉపయోగపడవచ్చన్న విశ్లేషణలు సాగుతున్నాయి.

## “ఫీజు రీయింబర్స్మెంట్ పథకం” ఎత్తివేతకు ప్రభుత్వ కుట్ర....

### ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చేర్క బాలకృష్ణ




..పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతవిద్యను ఉచితంగా అందించాలనే సదుద్దేశంతో తీసుకొచ్చిన “ఫీజు రీయింబర్స్మెంట్” పథకాన్ని ఎత్తివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని,దీనిని ూదీవూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చేర్క బాలకృష్ణతెలిపారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్,సికింద్రాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అమీర్ పేట్ శాఖ ఆధ్వర్యంలో ఆరోమా కళాశాల లో నిర్వహించిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు గౌరవ హైకోర్టును ఆశ్రఉంచినప్పుడు,ప్రభుత్వం ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని గౌరవ హైకోర్టు పదే పదే కోరినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయని కారణంగానే “విద్యార్థుల దగ్గరనుండే ఫీజులు వసూలు చేసుకోవచ్చని గౌరవ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని,ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం ఈ చర్యకు ఒడిగట్టిందని, ఇది రీయింబర్స్ మెంట్ పథకాన్ని బొంద పెట్టడంలో భాగమే అని అన్నారు.ఈ స్కీమ్ ద్వారా లక్షల మంది పేద వర్గాల పిల్లలు ఇంజనీరింగ్,మెడిసిన్,ఫార్మసీ, లా లాంటి కోర్సులు పూర్తిచేసి దేశ విదేశాల్లో స్థిరపడి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను ఇస్తున్నారన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరం అయ్యే పరిస్థితి దాపురించిందన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై ఆధారపడి యేటా 14 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని,కోర్సుల్లో ప్రవేశం పొందేటప్పుడే ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందన్న హామీ మేరకే విద్యార్థులు అడ్మిషన్ పొందుతారని,హామీ మేరకు ప్రవేశం పొందాక ఫీజు చెల్లించకుండా, 10000 కోట్ల రూపాయల రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థులను నయవంచనకు గురిచేస్తుందన్నారు.విద్య పై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి రాష్ట్ర,దేశ అభివృద్ధికి ఉపయోగపడే మానవవనరుల సృష్టి కోసమేనని, ఇది ఏ మాత్రం ఉచిత పథకం కాదని,ఈ విషయాన్ని ప్రభుత్వం,సమాజం అర్థంచేసుకోవాలన్నారు.ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పేద విద్యార్థులకు విద్యాప్రదాయినిగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని దీ=ూ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని,ఈ పథకాన్ని మా కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని,మేము అధికారంలోకి వస్తే బకాయిలు చెల్లించడమే కాకుండా ఇంకా గొప్పగా అమలుచేస్తామని హామీ ఇచ్చారని,తీర అధికారం లోకి వచ్చాక స్వయంగా తానే విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తివేతకు కుట్రలు చేస్తున్నారన్నారు.నా దగ్గర పంచడానికి భూములు లేవు,కానీ జీవితాన్ని నిలబెట్టే విద్యను మాత్రం అందిస్తానని పదే పదే వల్లే వేసే రేవంత్ రెడ్డి ఎందుకు పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తల్లిదండ్రులు, విద్యార్థులు,సమాజం అంతా కూడా ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై స్పందించాలని,ూదీవూ ఆధ్వర్యంలో ఈ విద్యావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వంపై చేయబోయే ఉద్యమంలో మాతో పాటు కలిసి రావాలని పిలునిచ్చారు.విద్యార్థులతో గెలుక్కున్న ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలువలేదని,నీ ప్రభుత్వానికి కూడా రోజులు దగ్గర పడ్డాయని,నీ ప్రభుత్వ మెడలు వంచైనా సరే ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కాపాడుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిద్దెల గౌతమ్ గారు,టౌన్ సంయుక్త కార్యదర్శి రాడ్నీ, దినేష్, చాణిక్య, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు...

## సంతానం, సంపాదన కాదు సమాజమే ముఖ్యమని సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే-

### .- టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
### -మహిళల విద్య కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే, ఆయన ఆదర్శాలను అందరూ పాటించాలి -
### కలెక్టర్ ప్రావీణ్య




సంగా రెడ్డి ఏప్రిల్ 11 :మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు సంగారెడ్డి లో ఘనంగా జరిగాయి. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న జ్యోతి రావు పూలే విగ్రహానికి టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం సంగారెడ్డి కొత్త బస్టాండ్ సమీపంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంతానం, సంపాదన ముఖ్యం కాదు సమాజమే తనకు ముఖ్యమని మహనీయుడు జ్యోతి రావు పూలే ఈ సమాజం లోని సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నరంటే అందుకు మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషే కారణమని, మహిళ ల విద్య కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.

కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళా విద్య కోసం మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషి ని ఈ సమాజం మరువదన్నారు. వింతతు పునర్వివాహాలు ప్రోత్సహించి ఆనాటి సాంఘిక దురాచారాల కు వ్యతిరేకంగా పోరాడాడన్నారు. స్వయంగా తన భార్యకు విద్యను అభ్యసించడం తో పాటు మహిళ ల కోసం ప్రత్యేక విద్యాలయం ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లె అంజమ్మ సత్యనారాయణ, డిఆర్వో పాండు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే భారత్ కు నేటికీ దారి చూపే ధృవతార!

### ఐ హెచ్ ఆర్ ఏ ఏపీ సివిల్ రైట్ చెర్మెన్ కరణం తిరుపతి నాయుడు



అమరావతి ఏప్రిల్ 11: నేడు మనందరికీ చాలా ప్రత్యేకమైన రోజు. భారతదేశపు అగ్రశ్రేణి సంఘ సంస్కర్తల్లో ఒకరైన మహాత్మా జ్యోతిరావు పూలే తరతరాలకూ మార్గదర్శిగా నిలిచిన క్రాంతిపథగామి జయంతి నేడు అని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (ఐ హెచ్ ఆర్ ఏ )ఏపీ సివిల్ రైట్ చెర్మెన్ కరణం తిరుపతి నాయుడు అన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే119 జయంతి పురస్కరించుకో ఆయన విగ్రహానికి పూ ల మాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఆనంత తిరుపతి నాయుడు మాట్లాడుతూ ఆయన ద్విశతాబ్ది జయంత్యుత్సవాల ప్రారంభం నేపథ్యంలో, ఈ ఏడాది మరింత విశిష్టతను సంతరించుకోబుతున్నాడన్నారు

మహాత్మావూలే గొప్ప సంఘసంస్కర్త. అంతేకాదు... ఆనైతిక స్థైర్యం, నిరంతర సత్యాన్వేషణ, సామాజిక శ్రేయస్సు పట్ల అచంచలమైన అంకితభావం కలబోసిన ఉదాత్త జీవితం ఆయనది. ఎన్నో సంస్థలను నెలకొల్పి, ఎన్నో ఉద్యమాలకు సారథ్యం వహించి చిరస్మరణీయులయ్యారు పూలే. ఆయన రేకెత్తించిన సరికొత్త ఆశలు, దేశజనుల్లో నింపిన ఆత్మవిశ్వాసం, మన నాగరికతా పరిణామ క్రమంలో ఆయన చేసిన అసమానమైన సేవలూ... నేటికీ లక్షలాది మందికి స్ఫూర్తినిఅందిస్తున్నాయన్నారు.

## లక్నోలోని ఇందిరా గాంధీ ప్రతిష్ఠాన్‌లో కాంగ్రెస్ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు..

### మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే 200 వ జయంతి సందర్భంగా లక్నోలో ఇందిరా గాంధీ ప్రతిష్ఠాన్‌లోపూలే చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

చేయాలని డిమాండ్ చేశారు..

చర్చించారు.

కాంగ్రెస్ పార్టీ తన ఓబీసీ సెల్‌ను ఉత్తరప్రదేశ్‌లో బలోపేతం, సామాజిక న్యాయంపై ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ వాటాలో కేంద్ర





లక్నో ఏప్రిల్ 11: తెలంగాణలో కుల గణన నిర్వహించినందుకు , బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి , అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు గాను మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని సత్కరించిన ఎఐసిసి ఓబీసీ సెల్ నేతలు..

తెలంగాణలో వెనుకబడిన తరగతులు బడుగు బలహీన వర్గాలకు ప్రజాపాలన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు..

సమావేశంలో తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం సామాజిక న్యాయానికి చేసిన కుల గణనపై చర్చించారు..

రాజకీయ విద్య ఉద్యోగాలు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి శాసనసభ లో తీర్మానం చేశామని పేర్కొన్నారు..

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళా రిజర్వేషన్లు అమలు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఈ సదస్సును జరిగింది..తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు..

కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు చత్తీస్ ఘడ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, ఉత్తరప్రదేశ్ పిసిసి చీఫ్ అజయ్ రాయ్, వంటి సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో YELLOW అలర్ట్..జారీ..




హైద్రాబాద్ ఏప్రిల్ 11 ఎండలు పెరుగుతున్న దృష్ట్యా వాతావరణ శాఖ మేడ్చల్ జిల్లాలోఎల్లో అలర్ట్ జారీ చేసింది. కీసర బండ్లగూడ ప్రాంతంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదయింది. దుండిగల్ 39.8, కీసర 39.7, మేడ్చల్ ఇండస్ట్రియల్ ఏరియా 39.5, మేడిపల్లి 39.4, దూలపల్లి 39.1 డిగ్రీలు నమోదయ్యాయి. గాజులరామారం, కూకట్పల్లి, బాలానగర్, ఉప్పల్, పీర్జాదిగూడ ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అత్యధికంగా పానీయాలు సేవించాలని సూచించింది.

### సామాజిక విప్లవకారుడు,తత్వవేత్త,ఆధునిక యుగ వైతాళికుడు..మహాత్మా జ్యోతిరావు పూలే

### వికుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

వేములవాడ (ఏప్రిల్ 11) భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు,దేశ ప్రప్రథమ సామాజిక తత్వవేత్త,గాంధీ కంటే ముందే మహాత్ముడిగా జన నీరాజనాలందుకున్న విశిష్ట మూర్తి మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ “మహాత్మ జ్యోతిరావు పూలే 19 వ శతాబ్దపు గొప్ప భారతీయ సంఘసంస్కర్త,విద్యావేత్త మరియు సామాజిక విప్లవకారుడని,కుల వివక్ష నిర్మూలన,స్త్రీ విద్య మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం పూలే పోరాడాడని,1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఒక మాలి (పూల వ్యాపార )కుల కుటుంబంలో జన్మించాడని,పూణేలోని మిషన్ పాఠశాలలో చదువుకున్నాడని,అంటరానితనం,కుల వ్యవస్థ మరియు మహిళలపై జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా పూలే దంపతులు జీవితాంతం పోరాడారని,1848లో పూణేలో నిమ్న కులాల బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారని,1848 నుండి 1888 మధ్య తన భార్య సావిత్రిబాయి తో కలిసి మొత్తం 52 పాఠశాలలను స్థాపించారని,1873లో కులవ్యవస్థ నిర్మూలన మరియు అణగారిన వర్గాల సాధికారత కోసం ‘సత్యశోధక్ సమాజ్’ (సత్యశోధకుల సమాజం)ను స్థాపించారని,గులాం గిరి ( బానిసత్వం) వంటి పుస్తకాల ద్వారా సమాజంలోని కుల వ్యవస్థ పై తీవ్ర విమర్శలు చేశారని,సామాజిక సంస్కరణలకు ఆయన చేసిన కృషికి గాను 1888లో ఆయనకు మహాత్మా (గొప్ప ఆత్మ) అనే బిరుదు లభించిందని,1890 నవంబర్ 28న పూణేలు మరణించారని,జ్యోతిరావు పూలే భారత సమాజంలో ముఖ్యంగా అణగారిన వర్గాలలో చైతన్యాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని,పూలే దంపతులు మహిళల విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని,పూలే నిమ్న కులాల ప్రజల హక్కుల కోసం,వితంతు పునర్వివాహాల కోసం,స్త్రీల విద్యాభివృద్ధి కోసం తన జీవితాంతం కృషి చేసిన గొప్ప మానవతావాది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ,దాసరి సుజాత,అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల,ఈడుగు లక్ష్మి,యదులపురం స్వప్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతి రావు పూలే



హైద్రాబాద్ ఏప్రిల్ 11: సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి సందర్భంగా వారికి యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ జేఏసి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అజ్ఞానపు చీకట్లను పారద్రోలిన సంఘసంస్కర్త, బాల్య వివాహాల రద్దు కోసం, వరకట్న నిషేధం కోసం, సతీసహగమనం నిషేధం కోసం , బాలికల విద్యకు, వితంతు పునర్వివాహలకి , తన జీవితం పోరాటాలకు ఇల్లు అని చాటి చెప్పిన జ్ఞాన ప్రదాత , మూఢనమ్మకాల నిషేధంపై పోరాడిన యోధుడు, స్త్రీజనోద్ధరణ కోసం , అస్పృశ్యత నిర్మూలనకు, సమాజంలో పీడనాల నిషేధానికి, అసమానతల నిర్మూలనకు, మహిళా సాధికారత కోసం బీజం వేసిన యోధుడు, ప్రశ్నించే తత్వం రావాలన్న , మన హక్కుల కోసం పోరాడాలన్నా, సమాజంలో అసమానతలు రూపుమాపాలన్నా ఏకైక ఆయుధం చదువే అని బలంగా చాటిన మహాత్మ జ్యోతిబాపూలే గారి199 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనుగంటి రాజు నేత బాలకృష్ణ నేత, రాంబాబు నాయుడు, రాము, శ్రీనివాస్ అరవింద్ సురేందర్, ప్రేమ్ నరేష్, రాజేష్ తదితరులు హాజరయ్యారు.

# రాజ్యసభ రేసు

# భారీగా పెరుగుతున్న ఆశావహులు

విజయవాడ, ఏప్రిల్ 11, తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ సీట్ల కేటాయింపు అంశం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జూన్‌లో ఖాళీ అవుతున్న నాలుగు స్థానాలకు గాను, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న పేర్లలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మిగిలిన స్థానాలకు రకరకాల పేర్లు చర్చల్లోకి వస్తున్నాయి. టీడీపీ ఐటీ విభాగంలో చురుగ్గా ఉంటూ, గత ఎన్నికల్లో పార్టీ సోషల్ మీడియా వ్యూహకర్తగా పనిచేసిన చింతకాయల విజయ్ పేరు రేసులో ముందుండటానికి ప్రధాన కారణం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న అధిష్టానం ఆలోచనే. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి బలమైన బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విజయ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడినందుకు ఆయనకు ఈ గుర్తింపు దక్కవచ్చని క్యాడర్ భావిస్తోంది.మరోవైపు, పార్టీలో అత్యంత సీనియర్ నేత అయిన యనమల రామకృష్ణుడు పేరు కూడా చర్చల్లో ఉంది. గత కొంతకాలంగా ఆయన రాజ్యసభకు వెళ్లాలని ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ఆర్థిక వ్యవహారాల్లో పట్టున్న నేతగా యనమల సేవలను ఢిల్లీ స్థాయిలో ఉపయోగించుకోవాలని అధిష్టానం భావిస్తే ఆయనకు అవకాశం దక్కవచ్చు. అయితే, సామాజిక సమీకరణాలు , కొత్త రక్తాన్ని ఎక్కించాలనే లోకేష్ వ్యూహం కారణంగా సీనియర్లకు ఏ మేరకు ప్రాధాన్యత ఉంటుందన్నది ఉత్కంఠగా మారింది. వ్యాపార కారణాలు, రాజకీయ ఒత్తిళ్ల వల్ల గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న గల్లా జయదేవ్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది.

పార్లమెంటులో రాష్ట్ర సమస్యలపై గళం విప్పడంలో ఆయనకు ఉన్న అనుభవం, అంతర్జాతీయ స్థాయిలో ఆయనకున్న నెట్‌వర్క్ పార్టీకి అవసరమని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఆయన రాజకీయాలకు బ్రేక్ ఇస్తున్నట్లు గతంలోనే ప్రకటించినందున, మళ్లీ రాజ్యసభ ద్వారా క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. ఇక గత ఎన్నికల్లో చాన్స్ దొరకని దేవినేని ఉమ కూడా రేసులో ఉన్నారు. యువనేతలు వంగవీటి రాధాతో పాటు మహాసేన రాజేష్ వంటి వారు కూడా సామాజికవర్గ కోటాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు ప్రధానంగా మూడు సూత్రాలను పాటిస్తున్నట్లు తెలుస్తోంది.

పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. బీసీ, ఎస్సీ , కాపు సామాజిక వర్గాలకు సమతుల్యత పాటించడం.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా మాట్లాడగలిగే వ్యక్తులను పంపే అంశాలను పరిశీలిస్తున్నారు. వీరితో పాటు పార్టీ కోసం పనిచేసిన మరికొందరు పారిశ్రామికవేత్తలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను కూడా టీడీపీ పరిశీలిస్తోంది. ఢిల్లీలో పార్టీ వాయిస్ బలంగా వినిపించే వారికే చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మిత్రపక్షాలకూ సీట్లు కేటాయించాల్సి ఉంది. జాతీయ స్థాయి ప్రాధాన్యత దృష్ట్యా బీజేపీ ఓ సీటును కోరుకుంటుందని అంచనా వేస్తున్నారు. బీజేపీకి ఇస్తే జనసేన పార్టీకి చాన్స్ ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉన్నందున అభ్యర్థుల ఎంపికను చంద్రబాబు ఫైనల్ చేస్తున్నారు.

# టీడీపీలో థర్డ్ జనరేషన్..3.0

విజయవాడ, ఏప్రిల్ 11, తెలుగుదేశం పా జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై తనదైన ముద్ర వేస్తున్నారు. పార్టీని సాంకేతికంగా పరిపుష్టం చేస్తూ, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో నేరుగా సంబంధాలు నెలకొల్పుకుంటూ ఎఆఖ 3.0 అనే కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. లోకేష్ ఇటీవలే ఎఆఖ 3.0 వెర్షన్‌ను లాంచ్ చేశారు. ఇది కేవలం ఒక నినాదం కాదు, పార్టీని మరింత శక్తివంతంగా, జవాబుదారీతనంతో నడిపించే ఒక వ్యవస్థ. ఇందులో భాగంగా కార్యకర్తలకు నేరుగా గుర్తింపు ఇవ్వడం, వారి పనితీరును అంచనా వేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీని ఒక నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం గా తీర్చిదిద్దాలని, ఏడాదికి కనీసం 300 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.పార్టీలో క్రమశిక్షణ విషయంలో లోకేష్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మళ్లీ గెలవాలంటే ప్రజల మధ్యే ఉండాలి అని ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా, ఇసుక లేదా ఇతర అక్రమ రవాణాలో పాల్గొన్నా సహించేది లేదని తెగేసి చెప్పారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరును, ప్రజల్లో వారికున్న ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా అంచనా వేస్తూ, గ్రాఫ్ పడిపోయిన వారికి క్లాస్ తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 85కు పైగా ప్రజా దర్బార్‌లు నిర్వహించి, వేలాది మంది అర్జీలను స్వయంగా స్వీకరించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఉదయాన్నే అందుబాటులో ఉంటూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇది కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, పార్టీ కార్యకర్తలకు కూడా తమ నాయకుడిని నేరుగా కలిసే ధైర్యాన్ని ఇస్తోంది.సాంకేతికతపై పట్టున్న లోకేష్, పార్టీ పర్యవేక్షణ కోసం ఓఎ ఎఆఖ యాప్‌ను సమర్థవంతంగా వాడుతున్నారు. ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో ఏ కార్యకర్త చురుగ్గా ఉన్నారో, ఏ బూత్ స్థాయిలో పార్టీ బలహీనంగా ఉందో డేటా రూపంలో విశ్లేషిస్తున్నారు. పనితీరు ఆధారంగానే పదవులు, గుర్తింపు ఉంటాయని స్పష్టం చేయడం ద్వారా పార్టీలో సమర్థులకు ప్రాధాన్యత లభిస్తోంది. పారిశ్రామిక వేత్తల తరహాలో డాష్ బోర్డ్ మేనేజ్‌మెంట్ ద్వారా పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఆయన పనితీరుకు నిదర్శనం. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను లోకేష్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో కేసులు ఎదుర్కొన్న వారిని ఆదుకోవడంతో పాటు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం వంటి వేదికలపై సామాన్య కార్యకర్తలకు సీనియర్ నేతలతో సమానంగా గౌరవం కల్పిస్తున్నారు. పదవులు మూడు సార్లు మాత్రమే అనే కొత్త ప్రతిపాదన ద్వారా కొత్త రక్తాన్ని పొలిట్‌బ్యూరో స్థాయికి చేర్చాలని ఆయన చూస్తున్నారు. ఇది యువ నాయకత్వంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.లోకేష్ కేవలం చంద్రబాబు వారసుడిగా కాకుండా, తనకంటూ ఒక సొంత పనితీరు బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో చురుగ్గా ఉంటూనే, పార్టీ యంత్రాంగాన్ని 24/7 అలెర్ట్‌గా ఉంచడంలో ఆయన సఫలీకృతమవుతున్నారు. లోకేష్ అనుసరిస్తున్న ఈ కార్పొరేట్ తరహా రాజకీయ వ్యూహం, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ఉన్న అనుబంధం టీడీపీని రాబోయే దశాబ్ద కాలానికి సిద్ధం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# వైసీపీలో మారుతున్న సామాజిక లెక్కలు

విజయవాడ, ఏప్రిల్ 11, వైఎస్సార్ పార్టీ.. ఏపీలో విపక్షం. మాజీ సీఎం వైఎస్సార్ తనయుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్ర విభజన, కాంగ్రెస్ వైఖరితో విభేదించి కొత్తపార్టీ పెట్టిన రాజకీయ అసాధ్యుడు. ఐదేళ్ల విపక్ష బాధ్యతల తర్వాత 2019లో అధికారాన్ని సైతం సాధించి, సీఎంగా పాలన సాగించారు. పరిపాలన సమయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలకు ప్రజామోదం లేకపోవడం, అదే సమయంలో చంద్రబాబు, లోకేష్ అలుపెరగక చేపట్టిన ప్రచారంతో.. వైసీపీ ఘోరంగా ఓటమి పాలైంది.బేసిగ్గా చూస్తే.. జగన్ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో ఎక్కువ పదవులు రెడ్డి సామాజిక వర్గానికే దక్కాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆయా సామాజిక వర్గం నేతలు.. రాజకీయాల్లో హడావుడి చేసేవారు. వారు కోటరీ కట్టి జగన్ కు కళ్లు, చెవులుగా వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి. అలాంటి నేతలు పవర్ పోవడం, లోకేష్ రెడ్ బుక్ లాంటి పరిణామాలతో కాస్త సైలెంట్ అయ్యారు. వారిస్థానాల్లో ఇప్పుడు బీసీ, ఎస్సీ ఎస్టీ నేతలు .. ముందుండి పార్టీ కార్యక్రమాలను నడుపుతున్నారు.బొత్స సత్యనారాయణ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా చురుకుగా వ్యవహరిస్తుండగా, అంబటి రాంబాబు, పేర్ని నాని పార్టీ స్వరంగా నిలుస్తున్నారు. జోగి రమేష్ కూడా బెయిల్‌పై విడుదలైన తర్వాత తన స్వరాన్ని మరింత పెంచారు. పార్టీ కార్యక్రమాలు, మీడియా సమావేశాల్లో వీరే ముందుండటం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే? వైసీపీలో సామాజిక సమీకరణాలు కొత్త దిశగా మారుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.కష్టకాలంలో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన నేతలు ముందుకు వచ్చి పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అదే సమయంలో జగన్‌కు సమీపంగా ఉన్న నేతలు వ్యూహాత్మకంగా దూరంగా ఉంటున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇదే నేతలు ఒక వేళ జగన్రాజకీయంగా పుంజుకుంటే మళ్లీ ఆయన పక్కకు చేరతారని, కోటరీ కడతారనే వాదనలు వినిపిస్తున్నాయి.గతంలో జగన్ అధికారంలోకి రాగానే తన సామాజిక వర్గానికి చెందిన వారికి ముఖ్యమైన మంత్రి పదవులను అప్పగించారు. జగన్ హయాంలో దాదాపు 24 మంది ప్రభుత్వ సలహాదారులలో 17 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే ఉండటం అప్పట్లో రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఇప్పుడు అదే నేతలు మౌనంగా ఉండడానికి కారణం ఏమిటనే చర్చ సాగుతోంది.

# బాలిక హత్యకు పాల్పడ్డ నిందితుడు వెంకటేష్ పై పోలీసుల కాల్పులు



కడప ఖాజీపేట లోని అగ్రహారం కిందిన కీర్తన అనే విద్యార్థిని గొంతు కోసిన వెంకటేష్ ను పోలీసులు వేరే ప్రదేశంకు తీసుకెళ్తుండగా.. పోలీసులపై వెంకటేష్ దాడికి పాల్పడిన నేపథ్యంలో మైదుకూరు బద్వేల్ ప్రధాన రహదారిలోని బసాపురం చెక్ పోస్ట్ వద్ద నిందితుడు వెంకటేష్ పై పోలీసులు కాల్పులు జరిపినట్లు సమాచారం.. ఈ ఘటనలో పోలీసులకు కొందరికి గాయాలైన నేపథ్యంలో మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్నారు..ఈ ఘటనపై పూర్తి సమాచారం పోలీసుల వర్గాల నుండి వెల్లడి కావాల్సి ఉంది.నిందితుడు రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు.

# ఏపీలో చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్

నెల్లూరు, ఏప్రిల్ 11, ఏపీలో 13 ఏళ్ల పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయటంపై ప్రభుత్వం ఫోకస్ పెటటింది. ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు చేయగా? త్వరలోనే విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయనున్నారు.ఇదే అంశంపై తాజాగా ఐటీ మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై మంత్రుల బృందం చర్చించింది పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్ పై ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్నారు.పిల్లలను సెన్సిటివ్ కంటెంట్ కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్ తో కూడిన ఏజ్ టోకెన్ ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్ర ప్రభుత్వ చట్టపరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్ ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు. ఐటీ చట్టంలోని సెక్షన్ ? 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

13 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమికంగా కసరత్తు చేస్తోంది. ఆస్ట్రేలియా, సింగపూర్ మరియు డెన్మార్క్ వంటి దేశాల్లో అమలులో ఉన్న మైనర్ల డిజిటల్ భద్రతా చట్టాలను అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ముసాయిదా చట్టం సిద్ధం చేసిన తర్వాత ఏపీ కేబినెట్ ఆమోదముద్ర వేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత శాసనసభ ఆమోదం తర్వాత? గవర్నర్ సంతకం చేయాలి. ఆ తర్వాత గెజిట్ విడుదలవుతుంది.

# 14 నుంచి 21 చిత్తూరు జిల్లాల్లో నియోజకవర్గాలు

తిరుపతి, ఏప్రిల్ 11, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా అయిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. కేంద్రం నుంచి వస్తున్న సంకేతాలతో జిల్లా రాజకీయ స్వరూపమే మారిపోబోతోంది. ప్రస్తుతం ఉన్న 14 అసెంబ్లీ స్థానాల సంఖ్య ఏకంగా 21కి పెరిగే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల్లోనూ, అభ్యర్థుల్లోనూ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. 2004 వరకు ఉమ్మడి జిల్లాలో 15 నియోజకవర్గాలు ఉండేవి. 2009 పునర్విభజనలో వాయల్పాడు, పుత్తూరు, వేపంజేరి నియోజకవర్గాలు రద్దు కాగా.. కొత్తగా గంగాధర నెల్లూరు, పూతలపట్టు ఏర్పడ్డాయి. దీంతో సీట్ల సంఖ్య 14కి తగ్గింది. అయితే తాజా ప్రతిపాదనల ప్రకారం ఈ సంఖ్య 21కి చేరనుండటం విశేషం.రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా ఆవిర్భవించిన తిరుపతిలో జనాభా ప్రాతిపదికన భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో భాగంగా ఉన్న తిరుపతి రూరల్ మండలాన్ని విడదీసి కొత్త నియోజకవర్గంగా మార్చే అవకాశం ఉంది. ఇందులో రామచంద్రపురం మండలాన్ని కూడా కలిపే అవకాశం ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య భారీగా ఉండటంతో రేణిగుంట కేంద్రంగా కొత్త సీటు ఏర్పాటుపై చర్చ జరుగుతోంది. గతంలో రద్దయిన పుత్తూరు నియోజకవర్గం మళ్ళీ తెరపైకి రానుంది. సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి నాయుడుపేటను విడదీసి కొత్త నియోజకవర్గం చేసే ఛాన్స్ ఉంది.పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యం కేంద్రంగా కొత్త స్థానం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. పీలేరు నియోజకవర్గం నుంచి కలికిరి కేంద్రంగా మరో కొత్త నియోజకవర్గం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.అసెంబ్లీ స్థానాలతో పాటు ఉమ్మడి జిల్లాలో మరో లోక్ సభ స్థానం కూడా పెరిగే అవకాశం ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది. ప్రస్తుతం చిత్తూరు, తిరుపతి రెండు పార్లమెంట్ స్థానాలు ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో కొత్తగా ఏర్పడే పార్లమెంట్ స్థానం జనరల్ కేటగిరీ అవుతుందన్న అంచనాలు ఉన్నాయి. దీంతో ఇప్పటి నుంచే ఆయా నియోజకవర్గాల కీలక నేతలు ఢిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నారు. జిల్లాల విభజనతో ఇప్పటికే మూడు ముక్కలైన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇప్పుడు నియోజకవర్గాల పెంపుతో పొలిటికల్ పవర్‌హౌస్‌గా మారబోతోంది. ఈ మార్పులు ఏ పార్టీకి కలిసి వస్తాయి? పాత నియోజకవర్గాల సరిహద్దులు ఎలా మారుతాయి? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# జనారణ్యంలోకి జంతువులు

కర్నూలు, ఏప్రిల్ 11, రాయలసీమ వ్యాప్తంగా జనావాసాల్లోకి చిరుతల చొరబాట్లు పెరగడం కనిపిస్తోంది. పులులకు తీవ్రమైన నీటి కొరత, ఆవాసాలు తగ్గిపోవడం, పెరుగుతున్న పర్యావరణ ఒత్తిడే ఈ ధోరణికి కారణమని అటవీ అధికారులు పేర్కొంటున్నారు. తక్షణమే సరిదిద్దే చర్యలు తీసుకోకపోతే.. ఈ ప్రాంతంలో మానవ-వన్యప్రాణుల సంఘర్షణ తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.వైఎస్ఆర్ కడప జిల్లా దువ్వూరు మండలం చిన్న బకరపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఓ ఘటన జరిగింది. గ్రామంలోకి ప్రవేశించిన చిరుత పిల్లను వీధి కుక్కలు చంపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అటవీ అధికారుల సమాచారం ప్రకారం, రాయలసీమలో గత మూడేళ్లలో మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశించిన 30కి పైగా చిరుతలు మరణించాయి. ఆందోళనకరంగా, గత సంవత్సరంలోనే 16 మరణాలు నమోదయ్యాయి.చిరుతపులులు మేకలు, గొర్రెలు, దూడలు, ఆవులు వంటి జంతువులను ఇష్టపడతాయి. ఆహారం కోసం అవి మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశిస్తాయి. కొన్నిసార్లు, అటవీ ప్రాంతాల్లో సమీపంలో నీటి వనరులు లేకపోవడం కూడా ఒక కారణంగా ఉంది. చిరుతపులులు దట్టమైన అడవుల్లో లోపల ఉండటానికి బదులుగా, కొద్దిగా బహిరంగ లేదా మైదాన ప్రాంతాల్లోకి వెళ్లడానికి ఇష్టపడతాయని అటవీ అధికారులు అంటున్నారు.చిరుతపులులు మనుషులపై దాడి చేయడానికి బయటకు రావడం లేదు. కానీ ఆకస్మాత్తుగా మనిషి ఎదురైతే దాని రక్షణలో భాగంగా దాడి చేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. వాటి సంచారం ప్రధానంగా ఆహారం, నీటి అన్వేషణ కోసమే ఉంటుంది. అడవుల అంచున ఉన్న గ్రామాల్లోకి చిరుతలు ఎక్కువగా వస్తుంటాయి.వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులు, అడవి పందులను నివారించడానికి రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలు పులులకు ఇబ్బందికరంగా మారాయి. విద్యుత్ కంచెల కారణంగా ప్రమాదవశాత్తు మరణాలు పెరుగుతున్నాయి. రైతులలో తక్షణమే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.అటవీ భూముల ఆక్రమణలతో పులుల సహజ ఆవాసాలను తగ్గిపోయేలా చేస్తూ, వన్యప్రాణులను మానవ నివాసాలకు మరింత దగ్గరగా నెడుతున్నాయి. దట్టమైన అడవుల్లో ఉండాల్సిన వన్యప్రాణులు ఇప్పుడు జనావాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చిరుతపులుల సంచారం ఎక్కువగా ఉందని, ఇది తమ జీవనోపాధికి ముప్పుగా మారిందని రైతులు వాపోతున్నారు.కొన్నిసార్లు పొలాల దగ్గర చిరుతపులులు సంచారం ఉన్నట్టుగా రైతులు చూస్తున్నారు. దానికి సంబంధించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. పశువులను, మేకలను మేతకు బయటకు తీసుకెళ్లాలంటే భయపడుతున్నాయి.

# కేబినెట్ లో లీక్ వీరులు...

కాకినాడ, ఏప్రిల్ 11, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు ఒకే ఒక అంశం హాట్ టాపిక్‌గా మారింది. అదే 'కేబినెట్ అజెండా లీక్'. ప్రభుత్వ నిర్ణయాలు అధికారికంగా వెలువడక ముందే బయటకు పొక్కడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ అంశంపై మంత్రులకు ఆయన క్లాస్ పీకడమే కాకుండా, సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సాధారణంగా కేబినెట్ సమావేశం అంటే అత్యంత గోప్యంగా జరిగే ప్రక్రియ. అందులో చర్చించే అంశాలు, తీసుకోబోయే నిర్ణయాలు సమావేశం ముగిసిన తర్వాత మీడియాకు వెల్లడిస్తారు. కానీ, గత కొంతకాలంగా ఏపీలో కేబినెట్ భేటీ కంటే ముందే అజెండాలోని అంశాలు మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. దీనిపై చంద్రబాబు గుర్రుగా ఉన్నారు.ప్రభుత్వంలోని అత్యున్నత నిర్ణాయక మండలి నిర్ణయాలు ఇలా వీధికెక్కడం ఏంటని సీఎం మంత్రులను సూటిగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కీలక సమాచారం బయటకు వెళ్లడం వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, కొన్ని నిర్ణయాల అమలులో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు గత చరిత్రను గుర్తు చేస్తూ మంత్రులను హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్టీఆర్ తీసుకున్న సంచలన నిర్ణయాన్ని ఆయన ప్రస్తావించారు. గతంలో కేబినెట్ అజెండా లీక్ అయినప్పుడు, క్రమశిక్షణ విషయంలో రాజీ పడని ఎన్టీఆర్ ఏకంగా తన పూర్తి మంత్రిమండలిని రద్దు చేసిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. ఇకపై అజెండా లీక్ అయితే దానికి సంబంధిత శాఖా మంత్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు.ప్రభుత్వ సమాచారం లీక్ అవ్వడం వెనుక రెండు ప్రధాన కోణాలు కనిపిస్తున్నాయి. తాము చేస్తున్న పనులు లేదా తీసుకోబోయే నిర్ణయాలను ముందే లీక్ చేయడం ద్వారా క్రెడిట్ కొట్టేయాలని కొందరు మంత్రులు లేదా వారి అనుచరులు ప్రయత్నిస్తున్నారా? అనే అనుమానం ఉంది. మంత్రుల కార్యాలయాల్లోని పీఎస్ లు లేదా ఇతర సిబ్బంది ద్వారా మీడియాకు సమాచారం చేరుతోందా? అనే కోణంలోనూ చర్చ జరుగుతోంది. భూముల కేటాయింపు లేదా కొత్త పథకాలకు సంబంధించిన నిర్ణయాలు ముందే లీక్ అయితే మార్కెట్ శక్తులు వాటిని ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. కేబినెట్ గోప్యతను కాపాడలేకపోతే ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న పట్టు సడలుతుందనే భావన ఏర్పడుతుంది.చంద్రబాబు కేవలం హెచ్చరికతోనే ఆగిపోకుండా, నిఘా పెంచాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. "గతంలో లీకులు జరిగాయి.. ఇకపై అవి పునరావృతం కాకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఉదంతాన్ని గుర్తు చేయడం ద్వారా, తాను కూడా కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడబోననే సంకేతాన్ని తన కేబినెట్ సహచరులకు పంపారు.

# మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కు ప్రమాదం

సూర్యాపేట జిల్లా కోదాడ బైపాస్ వద్ద జాతీయ రహదారిపై.. ముందు వెళ్తున్న లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. హైదరాబాద్ నుండి ఏలూరు వెళుతున్న ఇంటర్ సిటీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉండగా..అందులో 16మంది గాయపడినట్లు సమాచారం. వారిని స్థానికులు స్థానిక కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడం వల్లనే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు.

## మంగల్ హాట్ పోలీసుస్టేషన్ పరిధిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

హైదరాబాద్ గోల్కోండ జోన్ లోని మంగళ్ హాట్ లో పోలీపులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. 200మంది పోలీసులతో ఉదయం 5గంటలనుండి నిర్వహించిన కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ జరిగింది. డ్రగ్స్ ,గంజాయి ,మరక ద్రవ్యాల నిర్ములనలో భాగంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ మంగలహాట్ లోని అప్పర్ ధూల్ పేట్, టక్కర్ వాడి, లాల్ భవన్, జింగుర్ బస్తి తదితర ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహించారు.
ఈ ఆపరేషన్ లో పది బోమెస్టిక్ సిలిండర్లు, కమర్షియల్ సిలిండర్లు 7, చిన్న సిలిండర్లు 79, బెల్టు షాపులలో 41లిటర్స్ బీర్లు,విస్కీ 8లీటర్లు,3ఆటలో 15, చిన్న సిలిండర్లు, ఎలాంటి ధ్రువీకరణ పత్రాల, నెంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాహనాలు 28 సీజ్ చేసారు.

## బోటు బోల్తా పడి 10 మంది భక్తులు దుర్మరణం

లక్నో బోటు బోల్తాపడి పదిమంది భక్తులు దుర్మరణం పాలయ్యారు. ఉత్తరప్రదేశ్లోని బృందావనాన్ని సందర్శించేందుకు.. లుధియానా నుంచి 30 మంది పర్యాటకులు వెళ్లారు. యమునా నదిలో రెండు బోట్లలో ప్రయాణం చేస్తుండగా బలంగా వీచిన గాలులకు ఒక బోటు ఊగిపోయింది. ఈ క్రమంలోనే అది పాంటూన్ వంతెనను ఢీకొనడంతో బోల్తా పడింది. పర్యాటకులు నదిలో పడి గల్లంతైయారు. ఈ ఘటనలో పది మంది చనిపోగా, మరో ఐదుగురు గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## హత్య కేసులో ఐదుగురు నిందితులు అరెస్టు

వికారాబాద్ జిల్లా దోమ మండలం బడేంపల్లిలో గురువారం సాయంత్రం జరిగిన కావలి లాలయ్య హత్య కేసులో పోలీసులు 5 మంది నిందితులను రిమాండుకు తరలించారు. అక్రమ సంబంధం కారణంగానే ఈ దారుణ హత్య జరిగినట్లు పరిగి డిఎస్పీ శ్రీనివాసులు అధికారికంగా ధ్రువీకరించారు. ఈ కేసులో అదే గ్రామానికి చెందిన నీరటి భాస్కర్, అంజిలయ్య, శ్రీనివాస్, నరేష్ మరియు పద్మమ్మలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా ...మృతుడు కావలి లాలయ్యకు గ్రామానికి చెందిన సుజాత అనే మహిళతో అక్రమ సంబంధం ఉందని... దీనిపై సదరు మహిళా కుటుంబ సభ్యులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ లాలయ్య వినకపోవడంతో కక్ష పెంచుకున్నారని డీఎస్పీ తెలిపారు. గురువారం మధ్యాహ్నం లాలయ్య మహిళతో కలిసి బడేంపల్లి శివారులోని దండెమ్ చెరువు కాలువ వద్ద ఉండగా చూసిన నిందితులు... ఒక్కసారిగా వారిపై విరుచుకుపడి కర్రలు, రాళ్లతో లాలయ్యను విచక్షణా రహితంగా కొట్టి చంపేశారని స్పష్టం చేశారు. అంతటితో ఆగకుండా మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టేందుకు ప్రయత్నించగా.. లాలయ్య కుమారులు అక్కడికి చేరుకోవడంతో నిందితులు పరారయ్యారు. డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి హత్యకు వాడిన మూడు కట్టెలను స్వాధీనం చేసుకున్నామని..నిందితులను రిమాండ్కు తరలించామన్నారు.ఘటనకు కారణమైన అసలు సూత్రధారి సుజాత సంఘటన జరిగినప్పటికీ నుండి ఇప్పటివరకు కనిపించడం లేదు. సుజాత ఆచూకీ కోసం వెదుకుతున్నామని డీఎస్పీ తెలిపారు.

## అవినీతి ఆరోపణలు? కేసుల్లో అలసత్వం

## ఆత్మకూరు ఎస్సై సస్పెన్షన్

వరంగల్ కమిషనరేట్ పరిధిలోని ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సతీష్ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సంప్రీత్ సింగ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సైపై వచ్చిన అవినీతి ఆరోపణలతో పాటు పలు కేసుల విచారణలో అలసత్వం వహించినట్లు ఉన్న ఫిర్యాదులపై ఉన్నతాధికారులు అంతర్గత విచారణ చేపట్టారు.ఈ విచారణలో ఎస్సై సతీష్ విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు, బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని నిర్ధారణ కావడంతో తక్షణమే సస్పెండ్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పోలీస్ శాఖలో క్రమశిక్షణను కాపాడే దిశగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం పోలీస్ శాఖకు అత్యంత ముఖ్యమని అధికారులు స్పష్టం చేశారు.

# కన్నింగ్ పాక్ మధ్యవర్తిత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11, ఇరాన్?అమెరికా మధ్య రెండు వారాల సీజ్ఫైర్ కుదిరింది. దీనిని శాశ్వత శాంతిగా మార్చేందుకు పాకిస్తాన్ యత్నిస్తోంది. ఇందుకు రెండు దేశాల ప్రతినిధులతో ముఖాముఖి చర్చలు జరిపేందుకు ఇస్లామాబాద్లో వేదిక ఏర్పాటు చేసింది రెండు వారాల కాల్పుల విరమణ తర్వాత శాశ్వత శాంతి ఒప్పందం కుదుర్చుకునే లక్ష్యంతో జరుగుతున్న ఈ చర్చల్లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అలీ బాగేరి కౌనీ పాల్గొంటున్నారు. నిలకడ లేని అమెరికా విధానాలు, టెంపర మెంట్తో ఊగిపోయే ఇరాన్ మధ్య పాకిస్తాన్ చేస్తున్న మధ్యవర్తిత్వం ఫలితాన్నిస్తుందా లేక మధ్యలోనే ఆగిపోతుందా అనేది ఉత్కంఠగా మారిందిపశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలకు తెరదించేందుకు పాకిస్తాన్?ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన ప్రతిపాదనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూలంగా స్పందించారు. ఇరాన్?అమెరికా మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని చల్లార్చేందుకు పాకిస్థాన్ మధ్యవర్తిగా అవతరించడం ఇదే తొలిసారి. తొలుత చర్చల వార్తలను కొట్టిపారేసిన ఇరాన్, ఇప్పుడు కొన్ని స్నేహపూర్వక దేశాల ద్వారా అమెరికా నుంచి ప్రతిపాదనలు వచ్చినట్లు అంగీకరించింది. ఈ చర్చల్లో రెండు ప్రధాన అంశాలు కీలకంగా మారనున్నాయి. హార్ముజ్ జలసంధిపై నియంత్రణ మరియు ఇరాన్ అణు కార్యక్రమంపై ఇరు పక్షాలు తమ పట్టుదలను కొనసాగిస్తాయని అంచనా.పశ్చిమాసియా సంక్షోభానికి సెంటర్ ఆఫ్ పాయింట్ అయిన హార్ముజ్ జలసంధిపై ఆధిపత్యం కోసం ఇరు దేశాలు పోటీ పడుతున్నాయి. సీజ్ఫైర్ ఒప్పందం కోసం ఇరాన్ తన 10 షరతులలో హార్ముజ్ గుండా నౌకాయనం కూడా ఉంది. నౌకల రాకపోకలపై హామీతో కూడిన నియంత్రణ కల్పించాలని, చమురు, ఇంధన సరఫరా కోసం సురక్షితమైన నియమావళిపై నిర్ణయం తీసుకోవాలని ఇరాన్ డిమాండ్ చేసింది. హార్ముజ్పై తన నియంత్రణను కొనసాగించాలని పట్టుబడుతోంది.చర్చల్లో అమెరికా ఇరాన్ ముందు తన డిమాండ్లను ఉంచనుంది. వాటిలో అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేయడం ఉండనుంది. గతంలో టెహ్రాన్ ఈ రెండింటినీ తిరస్కరించడం, చివరికి యుద్ధానికి దారితీసింది. ఇరాన్ అణు సంస్థ అధిపతి ఇటీవల మాట్లాడుతూ, 'యురేనియం సమృద్ధి హక్కును రక్షించుకోవడం అవసరం' అని ఘాటుగా హెచ్చరించారు. చర్చలు విఫలమైతే దీర్ఘకాలిక యుద్ధానికి సిద్ధమంటూ ఇరాన్ తేల్చి చెప్పింది.పాకిస్థాన్ మధ్యవర్తిత్వం విజయవంతమవుతుందా అనే దానిపై అంతర్జాతీయ వర్గాల్లో మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాకు నమ్మకమైన భాగస్వామిగా పాకిస్తాన్ ఉంది. ఇరాన్తో పాకిస్తాన్ సత్సంబంధాలు కలిగి ఉంది. శాంతి చర్చలు సఫలమైతే ప్రాంతీయ శక్తిగా పాకిస్తాన్కు గుర్తింపు ఉంటుంది.అయితే పాకిస్తాన్ నిలకడ లేని విదేశాంగ విధానాలు, గతంలో పాక్?ఆఫ్ఘాన్ శాంతి చర్చలు విఫలం కావడం, ఇజ్రాయెల్?పాక్ మధ్య తాజా దౌత్య వివాద, అమెరికా, ఇరాన్ మధ్య నమ్మకం లేకపోవడం చర్చలకు విఘాతంగా మారింది.. పాక్ మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ చారిత్రాత్మక పరిణామం చమురు ధరల తగ్గింపుకు, ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి దోహదం చేస్తుంది. శాశ్వత కాల్పుల విరమణ, హార్ముజ్ జలసంధిలో స్వేచ్ఛా యుత నౌకాయనం, ఇరాన్ అణు కార్యక్రమంపై పరిమితులు, ఆర్థిక ఆంక్షల సడలింపు, ప్రాంతీయ భద్రతా హామీలు, ఉగ్రవాద వ్యతిరేక సహకారం, చమురు సరఫరా హామీలు, దౌత్య సంబంధాల పునరుద్ధరణ, మానవతా సహాయం, భవిష్యత్ సంఘర్షణల నివారణ అంశాలు కీలకంగా మారాయి.చర్చలు ప్రారంభమయ్యే ముందే ఇరాన్ ఘాటు హెచ్చరికలు చేసింది. చర్చలు విఫలమైతే దీర్ఘకాలిక యుద్ధానికి సిద్ధమంటూ ఇరాన్ తేల్చి చెప్పింది. హార్ముజ్ను తెరవకపోతే మళ్లీ దాడులు చేస్తామంటూ అమెరికా హెచ్చరించింది. ఈ నేపథ్యంలో చర్చలు విజయవంతమయ్యే అవకాశాలు సన్నగిల్లుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వం విజయవంతమైతే పశ్చిమాసియాలో శాశ్వత శాంతి నెలకొనే అవకాశం ఉంది. అయితే, ఇరు పక్షాల పట్టుదల, నమ్మకరాహిత్యం, ప్రాంతీయ శక్తుల జోక్యం ఈ చర్చల విజయాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి.

# సోషల్ మీడియా అస్త్రసన్యాసం

విజయవాడ ఏప్రిల్ 11, జనసేన సోషల్ మీడియా బలహీనమైంది. ఒకరకంగా జనసైనికులు అస్త్ర సన్యాసం చేసినట్లు కనిపిస్తున్నారు. 2014 నుంచి 2024 తర్వాత కూడా ఎంతో యాక్టివ్ గా ఉండే జనసైనికులు సోషల్ మీడియాలో ఇప్పుడు యాక్టివ్ గా కనిపించడం లేదు. తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పై చేసే విమర్శలకు కూడా వారి నుంచి స్పందన లేదు. ఇది ప్రమాదకరమని జనసేన పార్టీ నాయకత్వం గుర్తించాలి. ఈ ఏడాదిన్నర కాలంలో తమను విస్మరించారన్న కారణంతోనే వారు సోషల్ మీడియాలో యాక్టివ్ గా లేకపోవడానికి ప్రధాన కారణమని పార్టీ నేతలే స్వయంగా అంగీకరిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదన్న అభిప్రాయం ఎక్కువ మంది జనసైనికుల్లో ఉంది. తాము అనవసరంగా పవన్ కల్యాణ్ కు సపోర్టుగా పోస్టులు పెట్టి ప్రత్యర్థులు కావడం ఎందుకన్న ఆలోచనలో ఉన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదు. పవన్ కల్యాణ్ పైన కానీ, ఆయన కుటుంబ సభ్యులపై ఎవరు విమర్శలు చేసినా వదలకుండా వెంటపడే వారు. పవన్ కల్యాణ్ ఒక పిలుపునిస్తే వెంటనే సోషల్ మీడియాలో పోస్టులు చేసేవారు. రోడ్లమీద గుంతల విషయంలోనూ గత ప్రభుత్వంలో జనసైనికులు సోషల్ మీడియాను షేక్ చేయగలిగారు.కానీ ఇప్పుడు పవన్ పైనా, ఆయన కుటుంబ సభ్యులపైన వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నా పట్టీపట్టనట్లు ఊరుకుంటున్నారు. వైసీపీ నాయకురాలు రోజా అసలు రాజకీయాలకు సంబంధం లేని అన్నా లెజినోవా ని టార్గెట్ చేస్తూ మాట్లాడుతుంటే వారికి కౌంటర్ ఇవ్వడానికి జనసేన నుంచి గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీ లతో పాటు చివరకు జనసైనికులు కూడా స్పందించకపోవడం ఆ పార్టీ బలహీనత ఏంటో చెప్పకనే చెబుతుంది. జనసైనికులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నారని గత కొంత కాలం నుంచి నాయకత్వం గ్రహించినా దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదన్నది పార్టీ నుంచి వినిపిస్తున్న మాట

## తిరుపతి జిల్లాలో ప్రైవేటు బస్సు ప్రమాదం




తిరుపతి శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ప్రైవేటు బస్సు ప్రమాదానికి గురయింది. ముప్పై మంది ప్రయాణికులతో బెంగళూరు నుండి తిరుపతికి చోప్రా స్లీపర్ బస్సు వస్తోంది. లారీని తప్పించ బోయి అవతలి వైపు రోడ్డు దూసుకెళ్లి బస్సు డివైడర్ ను ఢీకొంది. పూతలపట్టు ?నాయుడుపేట ప్రధాన రహదారిలోని నేంద్రగుంట సమీపంలో ఘటన జరిగింది. ప్రమాదం నుండి బయటపడడంతో బస్సులోని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పాకాల పోలీసులు, ప్రయాణికులను సురక్షితంగా తరలించారు.

# సింగర్ మంగ్లీపై కేసు నమోదు



హైదరాబాద్ సింగర్ మంగ్లీ పై పంజాగుట్ట పీఎస్ లో కేసు నమోదయింది. న్యాయవాది సుబ్బారావు తనను ఆక్సిడెంట్ చేసి చంపిస్తానని మంగ్లీ మనుషులు బెదిరించినట్లుగా పిర్యాదు చేసారు. తన దగ్గర రూ.10 కోట్లు తీసుకుని మోసం చేసిందని, అడిగితే శవం కూడా దొరకకుండా చేస్తానని మంగ్లీ బెదిరించిందని పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసారు.
దాదాపు 150 మందిని మోసం చేశారని, డైరెక్టర్ వేణు ఉడుగుల, మంగ్లీ సోదరుడు కూడా ఈ కుట్రలో భాగమని ఆరోపించాడు. తనకు ప్రాణ హాని ఉందని బాధితుడు ఫిర్యాదు చేయడంతో, బీఎన్ఎస్ నా 351(2), 352 సెక్షన్ల ప్రకారం మంగ్లీ, వేణు ఉడుగుల, మంగ్లీ సోదరుడిపై పోలీసులు కేసు నమోదు చేసారు.

## స్కాం తో మంగ్లీ కి డైరెక్ట్ గా సంబంధం ఉంది

హైదరాబాద్ సింగర్ మంగ్లీ నేపథ్యంలో సుమారుగా 200 కోట్ల స్కాం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో కూడా బాధితులు ఉన్నారు. కేసు నుండి పక్కకు తప్పుకోమని బెదిరిస్తున్నారు. లేకపోతే చంపేస్తామన్నారని న్యాయవాది సుబ్బారావు ఆరోపించారు.
సింగర్ మంగ్లీ , ఆమె అనుచరులపై పోలీసు పిర్యాదు చేసిన తరువాత సుబ్బారావు మీడియాతో మాట్లాడారు.
సుబ్బారావు మాట్లాడుతూ సెంట్రల్ మినిస్టర్ పేరు చెప్పి, లోకల్ ఎం ఎల్ ఏ పేరు, కొందరు బంజారా నాయకులు, లోకల్ రౌడీలతో బెదిరిస్తున్నారు. ఈ స్కాం కి సంబంధించి ఎఫ్ ఐ ఆర్ లు కూడా వివిధ పోలీస్ స్టేషన్ ల లో నమోదు అయ్యాయి. డైరెక్టర్ వేణు ఉడుముల, అడ్వకేట్ పూజారి నాగేశ్వరరావు కేవలం మధ్యవర్తిత్వ మాత్రమే వహించారు. వారి పై ఎలాంటి కేసులు నమోదు కాలేదు. ఒక సంస్థను ఏర్పాటు చేసి డబ్బులు వసూలు చేశారు. అనంతరం ఆ డబ్బులను సొంత ఆస్తులు కొనుగోలుకు వినియోగించారని అన్నారు.
బాధితులలో డాక్టర్లతో పాటు ప్రముఖులు సైతం ఉన్నారు. 10 కోట్లకు పైగా స్కామ్ చేశారు. బాధితులకు న్యాయం చేయమంటే డబ్బులు తీసుకొని న్యాయవాదిగా తప్పుకోవాలని ఒత్తిడి తెచ్చారు. అందుకు నిరాకరించడంతో బెదిరింపులకు పాల్పడ్డారు. హైకోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్న తననే వేధిస్తున్నారంటే బాధితుల పట్ల వారి వ్యవహారం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలోనే పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాను. తన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పిఎస్ లో వారిపై కేసు నమోదు అయ్యింది. బాధితులకు న్యాయం జరిగే వరకూ చట్ట ప్రకారంగా న్యాయ ప్రకారంగా పోరాటం చేస్తానని అన్నారు.

# పుంజుకుంటున్న టీవీకే పార్టీ

చెన్నై, ఏప్రిల్ 11, (న్యూస్ పల్స్) తమిళనాట టీవీకే పార్టీ ఎఫెక్ట్ రెండు ప్రధాన పార్టీలకు గట్టిగానే తగిలేట్టు ఉంది. తొలిసారి బరిలో ఉన్న దళపతి విజయ్కు ఏమాత్రం కలిసి వస్తుంది అన్నది అలా ఉంచితే, ప్రధాన పార్టీలైన డీఎంకే, అన్నా డీఎంకేలకు మాత్రం గట్టి దెబ్బ తప్పదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా సర్వేలు తమిళనాడు రాజకీయాల్లో సంచలన మార్పు తప్పదని సూచిస్తున్నాయి.ప్రభుత్వ వ్యతిరేక ఓటు కొత్తగా పార్టీ విజయ్ వైపు వెళితే, అది అన్నాడీఎంకేకు కలిసి రావాలి.. కానీ తమిళనాట అది జరుగుతుందా అంటే కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. దీంతో ఇటు ఏఐడీఎంకే, అటు అధికార డీఎంకే రెండు పార్టీలను గుబులు పట్టుకుంది. చెన్నై మహానగరంలో 16 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఇవన్నీ దశాబ్దాలుగా డీఎంకే పార్టీకి కంచుకోటగా ఉంటున్నాయి. చెన్నై తోపాటు తిరువల్లూరు కాంచీపురం చెంగల్పట్టు జిల్లాలో కూడా డీఎంకేకు మంచి పట్టు ఉంది.ఈసారి డీఎంకే కూటమి ఏర్పాటు చేసి ఎన్నికల్లో వెళ్లిన ప్రతి సందర్భంలోనూ డీఎంకే పోటీ చేసే స్థానాలు కూడా ఈ ప్రాంతంలోనే ఎక్కువగా ఉంటాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ స్థానాలు, ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఆ పార్టీకి బలంగా నిలుస్తున్న ప్రాంతాలు కూడా ఈ జిల్లాలోని ఎక్కువగా ఉండడం అనేకసార్లు రుజువైంది. తాజాగా విజయ్ పార్టీ పెట్టడం విజయ్ స్వతహాగా క్రిస్టియన్ కావడం క్రిస్టియన్ మైనారిటీ ఓట్లన్నీ ఎక్కువగా విజయ్ వైపు వచ్చే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. అదే జరిగితే డీఎంకే ఓటు బ్యాంకును భారీగా గండి కొట్టడం జరుగుతుందన్న టాక్ బలంగా ఉంది. దీంతో డీఎంకేకు వచ్చే సీట్లపై విజయ్ ఎఫెక్ట్ పడుతుందన్న మాట వినబడుతుంది. అలా అని అక్కడ విజయ్ గెలిచే అవకాశాలు కూడా తక్కువే ఓట్ల చీలిక ఎక్కువగా ఉంటే అది అన్న డీఎంకే పార్టీకి తెచ్చి అవకాశం ఉందన్న అభిప్రాయం ఉంది.ఇక దక్షిణ తమిళనాడు, ఎడపాటి పలనీ స్వామి సొంత ప్రాంతమైన కొంగునాడు ప్రాంతంలో అన్న డీఎంకేకు మంచి పట్టు ఉంది. అక్కడ విజయ్ పార్టీ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అన్నా డీఎంకే కు బలమైన బలమైన సామాజిక వర్గంగా ఉన్న దేవర్ సామాజిక వర్గం నుంచి కీలక నేతలు టీవీకె పార్టీలోకి వెళ్లారు. దీంతో ఆ ప్రాంతంలో భారీగా ఓట్లు విజయ్ చీల్చే అవకాశం ఉంది.. ఇక్కడ ఏఐడిఎంకెకి నష్టం జరిగితే డీఎంకే కేకు లాభం చేకూరి అవకాశం ఉందన్న టాక్ ఉంది.!ఇదిలావుంటే, కరూర్ ట్రాజెడీ ఇప్పటికీ కాగుతూనే ఉంది.. చివరి సినిమా అనుకున్న జననాయగన్ థియేటర్ల గేటు బైటే ఆగిపోయింది. త్రిషతో రిలేషన్ భార్యతో విడాకుల కేసుకు దారితీసింది. ఇక నామినేషన్ నుంచి ప్రచారానికి పర్మిషన్ వరకూ ప్రతిసారీ దెబ్బమీద దెబ్బ పడి దళపతిని ఆడుకుంటూనే ఉంది. రాజకీయాల్లో అనుభవం లేకపోవడం వల్లే ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నాయని కొంతమంది చెబుతుంటే.. ఇలాంటి వివాదాలతో మీడియా దృష్టిని ఆకర్షించే ప్రయత్నం జరుగుతోందంటున్నారు మరికొందరు

## వైద్యం వికటించి మహిళ మృతి

## వికారాబాద్లో విషాదం

వికారాబాద్ జిల్లా కేంద్రంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన కొత్తకాపు లత అనే మహిళ, వికారాబాద్ పట్టణంలోని బెన్నెట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, లతను సోమవారం రోజు ఆసుపత్రికి తీసుకువచ్చి గర్భసంచి (బీబివతీబీబ) సంబంధిత సమస్యలతో శస్త్రచికిత్స నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం పేషెంట్ పరిస్థితి బాగానే ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. అయితే, ఈరోజు ఉదయం నుంచి లత ఆరోగ్యం ఒక్కసారిగా విషమించిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కొద్దిసేపటికే ఆమె మృతి చెందడం కలకలం రేపింది. ఇక మరోవైపు, కుటుంబ సభ్యులు చెబుతున్న ప్రకారం?లతకు మద్యం (కల్లు) తాగే అలవాటు ఉందని చెప్పగా, వైద్యులు “పేషెంట్కు కల్లు తాగేది ఉండే తాగలేకపోవడం వల్లే పరిస్థితి విషమించింది” అనే వింత సమాధానం ఇచ్చినట్లు ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు మరింత వివాదానికి దారి తీసాయి.
ఈ ఘటనపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తున్నారు. మాకు న్యాయం చేయాలని కుటుంబీకులు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఆరెంజ్ అలెర్ట్...

హైదరాబాద్, ఏప్రిల్ 11, ఎండ తీవ్రత, వడగాల్పులపై ఏపీ ప్రజలకు వాతావరణశాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ప్రకటన జారీ చేశారు. ఏప్రిల్ 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా భానుడి ప్రతాపం, వడగాల్పులు తీవ్ర స్థాయిలో ఉండే అవకాశముందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. శనివారం ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమలో వేడి గాలులు బలంగా వీసే అవకాశముందని, గరిష్ట ఉష్ణోగ్రతలు తారాస్థాయిలో నమోదవుతాయని అంచనా వేశారు. కాకినాడ జిల్లాలోని 2, తూర్పుగోదావరి జిల్లాలో 4, ఎన్టీఆర్ జిల్లాలో 3, ఏలూరు జిల్లాలో 3, అనకాపల్లి జిల్లాలో 5, పోలవరం జిల్లాలో 6, పార్వతీపురం మన్యం జిల్లాలో 14, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1, విజయనగరం జిల్లాలో 20, శ్రీకాకుళం జిల్లాలో 8 మండలాల్లో వడగాలులు వీస్తాయని హెచ్చరించారు.ఇక ఎన్టీఆర్ జిల్లాలో 3 మండలాల్లో వడగాల్పులు ఇవాళ వీస్తాయని, ఇక 79 మండలాల్లో వీటి ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది. ఇక ఆదివారం 93 మండలాల్లో వడగాల్పుల తీవ్రత కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఇక శుక్రవారం ఉష్ణోగ్రతల విషయానికొస్తే.. కాకినాడ జిల్లా కరపలో 44.1 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదవ్వగా.. కడపలో 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత, పశ్చిమగోదావరి జిల్లా పోడూరులో 42.9 డిగ్రీల ఉష్ణోగ్రత, తిరుపతి జిల్లాలోని వరదయ్యపాలెంలో 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణశాఖ వివరాలు వెల్లడించింది. ఇక రాష్ట్రంలోని 22 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు నేడు ఏపీలోని విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం జిల్లాలో పిడుగులతో కూడిన తేలికపాటి వానలు పడతాయని అంచనా వేసింది.

తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్

ఇక తెలంగాణలో రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల పాటు ఎండ తీవ్రత పెరిగే అవకాశముందని ఈ మేరకు హైదరాబాద్ వాతావరశాఖ తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేసింది. పలు జిల్లాల్లో ఇప్పటికే గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. ఇక నిజామాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ఎండల క్రమంలో మధ్యాహ్నం వేళల్లో వృద్ధులు, పిల్లలు బయటకు రాకపోవడం మంచిదని సూచించింది. అత్యవసరమై బయటకు వస్తే పలు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. గర్భిణులు కూడా జాగ్రత్తలు పాటించాలని, వడదెబ్బ బారిన పడకుండా తగిన సూచనలు పాటించాలని సూచించింది. కాగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే ఎండలు దంచికొడుతుండగా.. రానున్న మరికొద్ది రోజుల్లో మరింత పెరిగే అవకాశముంది.

# టూరిస్ట్ స్పాట్ గా కర్రెగుట్ట

వరంగల్, ఏప్రిల్ 11, ములుగు జిల్లాలోని కర్రెగుట్టలు అంటే.. మావోయిస్టులకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండేది. కీలక నేతలు ఇక్కడ తలదాచుకునేవారు. కానీ ఇప్పుడు ఈ ప్రాంతం బలగాల చేతుల్లోకి వచ్చేసింది. ప్రభుత్వం కూడా దీనిని ఎకో టూరిజం హబ్‌గా మార్చాలని భావిస్తోంది. మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. మావోయిస్టుల ఉనికి తెలంగాణలో లేదన్నారు.అపారమైన అటవీ సంపదతో, సుందరమైన సహజ సౌందర్యానికి ప్రసిద్ధి చెందిన కర్రెగుట్టల ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మార్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పర్యటించే పర్యాటకులకు పూర్తి భద్రత కల్పించే లక్ష్యంతో పామునూరు ప్రత్యేక పోలీస్ అవుట్‌పోస్ట్ నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరిగింది.పామునూరు ఆపరేటింగ్ బేస్ సమీపంలో ఇంటర్ ఏజెన్సీ కో-ఆర్డినేషన్ సెంటర్, పోలీస్ ఔట్ పోస్ట్ నిర్మాణానికి పోలీసు అధికారులతో కలిసి డీజీపీ శంకుస్థాపన చేశారు. మురుమూరు నుంచి పామునూరుకు, అక్కడి నుంచి తడపల అనే ప్రాంతానికి 13 కిలోమీటర్ల రహదారి నిర్మాణం కూడా జరుగుతోంది.కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టుల ప్రభావం ఇప్పుడు లేదని డీజీపీ పేర్కొన్నారు. ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ఆదివాసీ సమాజానికి అండగా నిలుస్తూ, వారి సామాజిక, ఆర్థిక ఉన్నతికి కృషి చేస్తాయని తెలిపారు.కర్రెగుట్టలు ప్రాంతం వంటి కొండ ప్రాంతాలలో వ్యూహాత్మక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవడానికి, అలాగే ఆ ప్రాంతం మావోయిస్టు కార్యకలాపాల రహితంగా ఉండేలా చూసుకోవడానికి రాష్ట్ర పోలీసు, సీఆర్పీఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అత్యవసరం అని డీజీపీ శివధర్ రెడ్డి నొక్కి చెప్పారు.అంతేకాదు పామునూరు గుట్టల మీద నివసిస్తున్న ఏడు ఆదివాసీ కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులతోపాటుగా రవాణా కోసం ఆటోలను, బైకులను కూడా పోలీస్ శాఖ పంపిణీ చేసింది. ఇక వారికి పట్టణాలకు, గ్రామానికి మధ్య కనెక్టివిటీ పెరుగుతుంది.ఇక మె?త్తానికి తెలంగాణలో నక్సలిజం లేదని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. కర్రెగుట్టలు ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం కూడా ఆలోచనలు చేస్తోంది. ఏదైనా ఏజెన్సీకి టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. నైట్ స్టేలు, హోటళు ్లలాంటివి కూడా రావొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి తరహాలో టూరిజం స్పాట్‌గా చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కాళేశ్వరం రిపేర్లు... సవాలే..

కరీంనగర్, ఏప్రిల్ 11, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు గు రించి చర్చనీయాంశంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణలో సమయమే ప్రస్తుతం అదిపెద్ద సవాల్‌గా మారింది. వరదల సీజన్ వేగంగా దగ్గరపడుతున్న నేపథ్యంలో, పరిమిత గడువులోనే విస్తృత స్థాయి మరమ్మతులు పూర్తి చేయాల్సిన పరిస్థితి అధికారుల ముందుంది. ఒకవైపు దెబ్బతిన్న బరాజ్‌లు, పంప్ హౌస్‌లో సాంకేతిక సమస్యలు, మరోవైపు క్లిష్టమైన ఇంజినీరింగ్ పనులు.. ఈ రెండింటినీ సమాంతరంగా పూర్తి చేయడం పెద్ద పరీక్షగా మారింది.

అయితే ప్రాజెక్టులోని బరాజ్‌ల కుంగుబాటు కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చుక్క నీరు కూడా ఎత్తిపోయని విషయం తెలిసిందే. తాజాగా సీఎం రేవం త్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల పురోగతిపై సమీక్షించిన నేపథ్యంలో ప్రాజెక్టు వినియోగంలోకి రావడంపై ఆసక్తి నెలకొంది.కానీ రాబోయే రెండు, మూడు నెలల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరమ్మతులు గడువులో పూర్తవుతాయా అన్న ఉత్కంఠ రాష్ట్రవ్యాప్తంగా నెలకొంది. నిర్ణీత గడువులోగా మరమ్మతు పనులు పూర్తి కావడంపై సాగునీటి నిపుణులు సైతం అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇలాంటి కీలక సమయం లో ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి.ఇదిలా ఉండగా మరోవైపు నిర్మాణ సంస్థలు పునరుద్ధరణ పనులకు ముం దుకు వస్తాయా అన్న సందిగ్ధత కూడా తెరపైకి వస్తుంది. గతంలో ఎదురైన సాంకేతిక లోపాలు, ఇప్పటికే కాళేశ్వరం నీళ్లు అందక లక్షల ఎకరాల సాగు అనిశ్చితిలో పడిన నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ కీలకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న గడువులోగా, వరదలు రాకముందే ఈ మరమ్మతులు పూర్తైతేనే రైతులకు ఊరట, లేకపోతే వ్యవసాయ రంగానికి మరో పెద్దదెబ్బ తప్పదనే భావన మరింత బలపడుతోంది.కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి తాజా సమీక్ష, పనులు వేగవంతం చేయాలన్న కఠిన ఆదేశాలతో రైతుల్లో మళ్లీ ఆశ లు చిగురిస్తున్నా యి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో లక్షల ఎకరాల సాగు పూర్తిగా ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడటంతో, మరమ్మతులు త్వరగా పూర్తుతై నీటి సరఫరా పునరుద్ధరించే నమ్మకం రైతాంగంలో కొంత ఊరటనిస్తోంది. గతంలో ఈ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందిన సమయంలో పంటల దిగుబడులు పెరిగిన అనుభవం రైతులకు ఉన్నందున ఈసారి కూడా అదే పరిస్థితి తిరిగి వస్తుందన్న ఆశ స్పష్టంగా కనిపిస్తోంది.అయితే ఈ ఆశలతోపాటు ఆందోళ నకర పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. గతం లో మేడిగడ్డ వంటి కీలక భాగాల్లో తలెత్తిన సాం కేతిక లోపాలు, మరమ్మతుల్లో జరిగిన ఆలస్యం రైతుల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఇప్పటికీ పూర్తిస్థాయి పునరుద్ధరణపై స్పష్టత లేకపోవడం, ప నుల పురోగతిపై అధికారికంగా వెల్లడయ్యే వివరాలు పరిమితంగా ఉండటం రైతుల్లో అనుమా నాలను పెంచుతోంది. ఈసారి నిజంగా గడువులో పూర్తవుతాయా? అనే ప్రశ్న గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది.కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణలో నిర్మాణ సంస్థల స్పందన అత్యంత కీలకంగా మారింది. భారీస్థాయిలో సాంకేతిక మరమ్మతులు, నిర్మాణపరమైన పనులు అవసరమవుతున్న నేపథ్యం లో సంస్థలు ముందుకు వస్తాయా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా నిలిచింది. గతంలో ఎదురైన సాంకేతిక సమస్యలు, ప్రాజెక్ట్‌పై ఏర్పడిన ప్రతిష్ఠాత్మక ఒత్తిడి, ఆర్థిక లావాదేవీల అనిశ్చితి కలిసి కాంట్రాక్టర్లలో అభద్రతాభావం నెలకొంది.ముఖ్యంగా మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాల్లో లోపాలు బయటపడిన తర్వాత, మరమ్మతులు సాధారణ పనులు కాకుండా అత్యంత క్లిష్టమైన ఇంజినీరింగ్ సవాళు ్లగా మారాయి. ఇలాంటి పనులకు నైపుణ్యం ఉన్న సంస్థలు మాత్రమే ముందుకు రావాల్సి ఉండగా, వాటి సంఖ్య పరిమితంగా ఉండటం కూడా ఒక సమస్యగా మారింది. ఇక చెల్లింపుల విషయంలో అస్పష్టత, గ్యారంటీలు, అదనపు ఖర్చుల భారం ఎవరు భరిస్తారు? అన్న అంశాలు కూడా కీలకంగా మారాయి.ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తేనే సంస్థలు ముందుకు వచ్చే అవ కాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. లేకపోతే టెండర్ ప్రక్రియ ఆలస్యం కావడం, పనులు ప్రారంభం కావడంలో జాప్యం ఏర్పడే ప్రమాదం ఉంది. దీంతో కాళేశ్వరం పునరుద్ధరణలో సాంకేతిక అంశాలకంటే నిర్మాణ సంస్థల భాగస్వామ్యం ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది. పనుల ప్రణాళిక, టెండర్లు, నిర్మాణ సంస్థల ఎంపిక, యంత్రాంగం సమీకరణ వంటి ప్రతి దశలో ఆలస్యం జరిగే అవకాశాలు ఉండటంతో గడువు మరింత కఠినంగా మారుతోంది. ముఖ్యంగా భారీస్థాయి నిర్మాణాల మరమ్మతులకు సాధారణంగా ఎక్కువ సమయం అవసరం ఉండగా, ఇప్పుడు మాత్రం కొద్ది నెలల్లోనే పూర్తి చేయాల్సిన ఒత్తిడి ఏర్పడింది. ఇక ముందస్తు వర్షాలు లేదా అనుకోని వరదలు వస్తే పనులకు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది. మరోవైపు అధికారులు రోజువారీ మానిటరింగ్, ప్రత్యేక బృందాల ఏర్పాటు, నిపుణుల పర్యవేక్షణ వంటి చర్యలు గడువుపై ప్రభావం చూపనున్నాయి.కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా సుమారు 8 లక్షల ఎకరాల సాగుభూమి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడిన ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పంటల సాగు పెద్దఎత్తున ప్రభావితమవుతోంది. నీటి సరఫరా నిలిచిపోవ డంతో రైతులు ఏ పంట వేయాలన్న దానిపై స్పష్టత లేక గందరగోళంలో పడుతున్నారు.ఇప్పటికే రాబోయే సాగు సీజన్ దృష్ట్యా రైతులు ప్రణాళికలు సి ద్ధం చేసుకోవాల్సిన సమయంలో, నీటి లభ్యతపై స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. కొందరు రైతులు తక్కువ నీటితో పెరిగే పంటల వైపు మళు ్లతుండగా, మరికొందరు పూర్తి గా సాగును వాయిదా వేసే పరిస్థితి కనిపిస్తోంది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది.

# మే 11 నుంచి జనాభా గణన

హైదరాబాద్, ఏప్రిల్ 11, తెలంగాణలో 2027 జనాభా లెక్కల సేకరణ ప్రక్రియకు రంగం సిద్ధమైంది. మే 11వ తేదీ నుంచి ఈ ప్రక్రియ షురూ కానుంది. జూన్ 9, 2026 వరకు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగనుంది. ఈ తరహా డిజిటల్ లెక్కింపు విధానం? దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.2011 వరకు మాన్యువల్(కాగితాలపై) విధానం ద్వారా జనాభా లెక్కింపు కొనసాగింది. అయితే ఈసారి అందుకు భిన్నంగా 2027 జనాభా లెక్కలను డిజిటల్ విధానంలో నిర్వహిస్తామని తెలంగాణ జనాభా లెక్కల కార్యకలాపాల డైరెక్టర్ భారతి హోలికేరి గురువారం తెలిపారు.మొదటి దశ ప్రక్రియ మే 11 నుండి జూన్ 9 వరకు జరుగుతుందని ఆమె ప్రకటించారు. రెండవ దశ ఫిబ్రవరి 2027 లో జరుగుతుందని తెలిపారు. తెలంగాణల జరిగే ఈ జనాభా లెక్కింపులో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో సహా 88,000 మంది సిబ్బంది పాల్గొంటారని ప్రకటించారు. సుమారు 93,000 నుంచి 94,000 మంది ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారని వివరించారు."మునుపటి జనాభా గణనలతో పోలిస్తే ఇది చాలా ప్రత్యేకతను కలిగి ఉంది. మొదటిసారిగా డిజిటల్ మోడ్ లో లెక్కించబోతున్నాము. 2011 జనాభా లెక్కల వరకు గణనలు కాగితం ఆధారితంగా ఉండేవి. సెన్సస్ మేనేజ్ మెంట్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎంఎస్), సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్, హెచ్ ఎల్ వో యాప్ వంటి వివిధ డిజిటల్ సాధనాలు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి ఇంటి నుంచి డేటాను సంగ్రహించడానికి ఎన్యూమరేటర్లు ఉంటారు" అని భారతి హోలికేరి తెలిపారు.డిజిటల్ విధానంలో సేకరించబోయే డేటా అత్యంత సురక్షింతగా ఉండనుంది. డేటా అప్లోడ్ అయిన వెంటనే?. అది ఎన్యూమరేటర్ల పరికరాల నుంచి సెంట్రల్ సర్వర్లలోకి వెళ్లిపోతుంది. ఎలాంటి అనుమానాలకు అవకాశం ఉండదని భారతి హోలికేరి స్పష్టం చేశారు.జనాభా గణనలో భాగంగా నిర్వహించబోయే కులగణనపై కూడా భారతి హోలికేరీ స్పందించారు. మొదటి దశలో ఇంటి పెద్ద (ఎస్సీ, ఎస్టీ, ఇతరులు) పేరు, కులం సేకరిస్తామన్నారు. రెండవ దశలో ఇతర సభ్యుల కుల వివరాలను సేకరిస్తామని తెలిపారు.జనాభా లెక్కల సమయంలో అడగాల్సిన ప్రశ్నల సంఖ్యపై ఆమె మాట్లాడుతూ?. మొదటి దశ షెడ్యూల్ ను కేంద్రం ఇప్పటికే నోటిఫై చేసిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఏకరీతిగా ఉన్న 33 ప్రశ్నలు అడుగుతామని ఆమె చెప్పారు.ఏప్రిల్ 16 నుంచి మే 10 వరకు తెలంగాణ ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్ అందుబాటులో ఉంటుంది. పోర్టల్ చాలా యూజర్ ఫ్రెండ్లీ డిజిటల్ టూల్. ఇంటి సందర్శన సమయంలో పోర్టల్ లో పూర్తి చేసిన డేటాను ఎన్యూమరేటర్ లు ధృ?వీకరిస్తారు. పౌరుల కోసం హెల్ప్ లైన్ అందుబాటులోకి వస్తుంది.మొదటి దశ జనాభా గణన 2026 మే 11న ప్రారంభమై జూన్ 9 వరకు కొనసాగుతుంది. రెండో దశ 2027 ఫిబ్రవరిలో జరుగుతుంది.ప్రజలు తమకు తాముగా నిర్ణీత పోర్టల్‌లో కుటుంబ వివరాలను నమోదు చేసుకోవడాన్ని సెల్ఫ్ ఎన్యూమరేషన్ అంటారు. ఇది ఏప్రిల్ 16 నుంచి మే 10 వరకు అందుబాటులో ఉంటుంది.కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మొత్తం 33 రకాల ప్రశ్నలను ఎన్యూమరేటర్లు అడుగుతారు. ఇవి దేశవ్యాప్తంగా అందరికీ ఒకేలా ఉంటాయి.అవును. మొదటి దశలో ఇంటి పెద్ద కుల వివరాలను, రెండో దశలో కుటుంబ సభ్యులందరి కుల వివరాలను సేకరిస్తారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు

హైదరాబాద్, ఏప్రిల్ 11, విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు అందించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే 1 నుంచి 12వ తరగతి విద్యార్థులు పాలు అందిస్తారు.పంపిణీ కోసం రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి(విజయ డెయిరీ)కి మె?దటి విడతగా.. రూ.120 కోట్ల ఆర్డర్ ఇచ్చింది ప్రభుత్వం. వచ్చే విద్యా సంవత్సరం జూన్‌లో పాఠశాలలు తెరిచేనాటి నుంచి పాలు సరఫరా చేయాలని చెప్పింది. వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు అందనున్నాయి. విద్యార్థులకు పాలు పంపిణీ చేయాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ బాధ్యతలు విజయ డెయిరీకి అప్పగించాలని ఆదేశాలు ఇచ్చారు.ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉదయంపూట బ్రేక్ ఫాస్ట్‌తోపాటుగా పాలను అందజేయనున్నారు. విద్యార్థుల్లో రక్తహీనతను తగ్గించడం, వారికి పౌష్టికాహార లోపాన్ని నివారించాలని ప్రభుత్వం అనుకుంటోంది. అందులో భాగంగా ఈ పథకాన్ని తీసుకొస్తుంది. జూన్ నెలలో విద్యాసంస్థలు పున:ప్రారంభం అయ్యే సమయానికి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని విద్యాశాఖ అనుకుంటోంది. రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఈ పథకం లబ్ధి చేకూరుస్తుంది.ఈ పథకం అమలులో భాగంగా పాల సరఫరా బాధ్యతను ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీకి అప్పగించారు. ఇందుకు రూ.120 కోట్ల విలువైన భారీ ఆర్డర్‌ను ప్రభుత్వం కేటాయించింది. పాలు త్వరగా పాడవకుండా ఉండేందుకు, పంపిణీ సులభతరం చేయడానికి 150-200 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను సిద్ధం చేయనున్నారు.జూన్ వరకు ఈ ప్యాకెట్లను స్కూళ్లకు చేర్చడానికి డెయిరీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనితో విద్యార్థులకు నాణ్యమైన పాలు అందుతాయనే నమ్మకం వ్యక్తం అవుతోంది.విద్యార్థులకు అందించే ఆహారంలో వైవిధ్యాన్ని, పోషక విలువలను సమపాళ్లలో అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక మెనూను రూపొందించింది. ఇందులో భాగంగా.. వారానికి మూడు రోజులు పాలను, మిగిలిన మూడు రోజులపాటు రాగి జావను పంపిణీ చేస్తారు. రాగి జావలో కాల్షియం, ఐరన్ అధికంగా ఉండటం వలన విద్యార్థులకు ఇది ఎక్కువగా ఉపయోగపడుతుంది. మధ్యాహ్నం భోజనం, ఉదయం పూట పౌష్టికాహారంతో విద్యార్థుల ఎదుగుదల బాగుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాదు పాఠశాలల్లో హాజరుశాతం పెరగుతుందని అధికారులు చెబుతున్నారు.

# పొంగులేటి ఉక్కిరిబిక్కిరి

హైదరాబాద్, ఖమ్మం ఏప్రిల్ 11, తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య అవినీతి అస్త్రాల యుద్ధం పతాక స్థాయికి చేరింది. గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా హరీష్ రావు, కేటీఆర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలను తిప్పికొట్టడంలో కాంగ్రెస్ మంత్రుల స్పందన కేవలం డిఫెన్సివ్ గా మాత్రమే ఉందని, బలమైన కౌంటర్ ఇవ్వడంలో వారు వెనుకబడిపోతున్నారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు వ్యూహాత్మకంగా మంత్రి పొంగులేటిని ముందు పెట్టి ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు.

ప్రధానంగా నాదర్‌గుల్ భూముల్లో 7,000 కోట్ల కుంభకోణం జరిగిందని, ఇందులో మంత్రి కుటుంబానికి చెందిన సంస్థల ప్రమేయం ఉందని హరీష్ రావు ఆరోపించారు. దీనికి తోడు రాఘవ కన్స్ట్రక్షన్స్ ద్వారా అక్రమ మైనింగ్ సాగిస్తున్నారని, కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టుల్లో అక్రమాలు జరిగాయని కేటీఆర్ విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ఆరోపణలు కేవలం ఒక మంత్రికి పరిమితం కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా ఈ వివాదాల్లోకి లాగుతూ బీఆర్ఎస్ మైలేజ్ పొందుతోంది.బీఆర్ఎస్ చేస్తున్న నిర్దిష్టమైన ఆరోపణలకు కాంగ్రెస్ మంత్రులు ఇస్తున్న సమాధానాలు చాలా బలహీనంగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి , ఇతర మంత్రులు ఈ ఆరోపణలను నిరాధారమైనవి అని కొట్టిపారేసినప్పటికీ, ప్రజల్లోకి బలమైన సంకేతం పంపడంలో విఫలమయ్యారన్న అంచనాలు వస్తున్నాయి.

గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే ఈ ఆరోపణలు చేస్తున్నారు అనే ఒకే మాటను వారు పదే పదే చెబుతున్నారు. దీనివల్ల ప్రస్తుత ఆరోపణలపై స్పష్టత ఇవ్వడం కంటే, పాత విషయాలను తోడటంపైనే వారు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు.బీఆర్ఎస్ నాయకత్వం ఒక టీమ్‌గా విరుచుకుపడుతుంటే, కాంగ్రెస్ వైపు నుండి కేవలం పొంగులేటి మాత్రమే సమాధానం చెప్పాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఇతర కీలక మంత్రులు ఈ వివాదాల జోలికి వెళ్లకపోవడం లేదా అరకొరగా స్పందించడం వల్ల ప్రభుత్వం డిఫెన్స్ లో పడిపోయిందనే భావన కలుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో ఉండటం, ఇక్కడ మంత్రుల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు ప్రజల మెదళ్లలోకి బలంగా వెళ్తున్నాయి. మైనింగ్ ఆదాయంపై బీఆర్ఎస్ లేవనెత్తిన సాంకేతిక అంశాలకు ప్రభుత్వం నుండి పక్కాగా సమాధానం రావడం లేదు. ఇసుక ధరలు పెరిగాయని, ఆదాయం ఎందుకు తగ్గింది? అనే ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పలేక, దానిని చిన్న విషయం గా కొట్టిపారేయడం విమర్శలకు తావిస్తోంది. సీఐడీ విచారణకు ఆదేశించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, సిట్టింగ్ మినిస్టర్‌పై సీఐడీ విచారణ ఎలా నిష్పక్షపాతంగా జరుగుతుంది అనే ప్రతిపక్షాల ప్రశ్నకు మంత్రుల దగ్గర గట్టి సమాధానం లేదు.రాజకీయంగా బీఆర్ఎస్ ఇప్పుడు అటాకింగ్ మోడ్‌లో ఉంది. కాంగ్రెస్ మంత్రులు కేవలం ఆరోపణలు నిరూపించండి.. నేను రాజీనామా చేస్తా వంటి పాత డైలాగులతో కాకుండా, డేటా, డాక్యుమెంట్లతో కూడిన కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. లేకపోతే, ఈ అవినీతి ముద్ర ప్రభుత్వ ఇమేజ్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. ముఖ్యంగా పాలనలో పారదర్శకత ఉందని చెప్పుకుంటున్న కాంగ్రెస్, ఇలాంటి ఆరోపణల సమయంలో మరింత వేగంగా ,బలంగా స్పందించకపోతే ప్రజల్లో అనుమానాలు పెరిగే ప్రమాదం ఉందని అనుకోవచ్చు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో ప్రయాణికుల ఆందోళన



హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టు లో ప్రయాణికులు అందోళనకు దిగారు. శంషాబాద్ నుండి కోల్కత్త వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానంలో బోర్డింగ్ అయిపోయింది. తరువాత తర్వాత ప్రయాణికులను టెక్నికల్ ప్రాబ్లమ్ అని అధికారులు దించి వేసారు. ఈ నేపథ్యంలో ఎయిర్ వేస్ అధికారులు ప్రయాణికులకు మధ్య వాగ్వాదం జరిగింది.

# సైబారాబాద్ లో మరో టవర్

హైదరాబాద్, ఏప్రిల్ 11, సైబరాబాద్ నగరపాలక సంస్థ కోసం కైత్లాపూర్‌లో రూ.200 కోట్లతో కొత్తగా సమీకృత భవన సముదాయాన్ని నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 5 ఎకరాల విస్తీర్ణంలో జీ+8 అంతస్తులతో సైబర్ టవర్స్ తరహాలో ఇది నిర్మాణం కానుంది. ఒకే భవనంలో మున్సిపల్, జలమండలి, రెవెన్యూ, విద్యుత్ శాఖల కార్యాలయాలు కొలువుదీరనున్నాయి. ప్రజలకు పరిపాలనను మరింత సులభతరం చేసేలా ఈ క్యూఆర్ రీజియన్ అభివృద్ధి ప్రణాళిక రూపుదిద్దుకుంది. హైదరాబాద్ నగరం అనగానే అందరికీ ఠక్కున గుర్తొచ్చేది మాదాపూర్‌లోని సైబర్ టవర్స్. ఐటీ విప్లవానికి చిహ్నంగా నిలిచిన ఆ కట్టడం తరహాలోనే.. ఇప్పుడు అత్యాధునిక హంగులతో మరో భారీ భవన సముదాయం నిర్మాణానికి రంగం సిద్ధమైంది. కొత్తగా ఏర్పాటైన సైబరాబాద్ నగరపాలక సంస్థ కోసం ఈ ఐకానిక్ భవనాన్ని నిర్మించబోతున్నారు. ఐటీ కారిడార్‌లో పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ నూతన పరిపాలన భవనం కోసం కైత్లాపూర్‌లోని ఐదెకరాల భూమిని అధికారులు ఎంపిక చేశారు. సుమారు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఈ భవన నిర్మాణానికి ఇంజినీర్లు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం సీఎంసీ కార్యాలయం హైటెక్స్‌లోని న్యాక్ భవనంలో కొనసాగుతుండగా.. కమిషనర్ సృజన ఆధ్వర్యంలో నూతన భవన ఆకృతుల రూపకల్పన వేగంగా జరుగుతోంది. ప్రభుత్వ ఆమోదం పొందిన వెంటనే పనులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం జీహెచ్‌ఎంసీని పునర్వ్యవస్థీకరించి జీహెచ్‌ఎంసీ, సీఎంసీ (సైబరాబాద్), ఎంఎంసీ (మల్కాజిగిరి)లుగా విభజించిన సంగతి తెలిసిందే. సీఎంసీ పరిధిలోకి మణికొండ, నార్సింగి, శేరిలింగంపల్లి నుంచి మేడ్చల్ వరకు 3 జోన్లు, 16 సర్కిళ్లు వచ్చాయి. ఈ భారీ భవనాన్ని 'జీ+8' అంతస్తులతో నిర్మించనున్నారు. కేవలం మున్సిపల్ కార్యాలయం మాత్రమే కాకుండా.. ప్రజలకు అన్ని సేవలు ఒకే చోట అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఒకే గొడుగు కింద అన్ని విభాగాలు చేర్చనున్నారు. ఈ సమీకృత భవన సముదాయంలో సీఎంసీ ప్రధాన కార్యాలయంతో పాటు అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్, జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయం, విద్యుత్, రెవెన్యూ శాఖల విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు వివిధ పనుల కోసం వేర్వేరు కార్యాలయాలకు తిరిగే అవసరం లేకుండా.. ఒకే భవనంలో అన్ని ప్రభుత్వ సేవలు లభించేలా ప్రణాళికలు రూపొందించారు. ఐటీ నగరిలో ఈ కొత్త భవనం మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సైబరాబాద్ నగరపాలక సంస్థ అధికారులు చెబుతున్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభం అవుతాయని అంటున్నారు.

## టీటీడీనుంచి దర్శన్ ను తొలగించాలి

### ఓంకార్ తుమ్మ, తిరుక్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు



తిరుపతి క్రైస్తవ మతాన్ని ఆచరించే కుటుంబ సభ్యులు పాలకమండలిలో ఉండటం చాలా బాధాకరం. చర్చిలో ఉన్న ఫోటోలు బోర్డు మెంబెర్ ఆర్ఎన్ దర్శన్ భార్య సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. మోకాళ్ల ప్రార్థన కేవలం క్రైస్తవ మతస్తులు మాత్రమే చేస్తారు. టీటీడీ పాలకమండలి సభ్యుడిపై చైర్మన్ బిఆర్ నాయుడు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తిరుక్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు తుమ్మ ఓంకార్ నిలదీసారు.

టీటీడీ పాలకమండలి సభ్యుడు భక్తులకు ఆదర్శంగా ఉండాలి. ఖ్యాతిని దిగజార్చేలా కాదు. సీఎం ఎందుకు ఇలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. బోర్డు సభ్యుడు దర్శన్ తిరుపతిలో దుకాణం తెరిచి టికెట్లు అమ్ముకుంటున్నాడు.

కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దర్శన్ ను వెంటనే తొలగించాలి. కర్ణాటక వీఎచ్పీ, హిందూ సంఘాలకు దర్శన్ అనే వ్యక్తి ఎవరికి తెలియదు . క్రైస్తవ మతాన్ని వాళ్ల కుటుంబ సభ్యులు ఆచరించడమే టీటీడీ పాలకమండలి సభ్యుడికి అర్హత అని అన్నారు.

## అశ్రమ పాఠశాలలో 4వ తరగతి విద్యార్థి అనుమానాస్పద మృతి

కొముురంభీం ఆసిఫాబాద్ జైనూరు మండలంలోని ఆశ్రమ పాఠశాలలో, నార్నూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన దుర్వా అన్వేష్(10) అనే నాలుగవ తరగతి విద్యార్థి అనుమాస్పద మృతి చెందాడు. టీచర్ల నిర్లక్ష్యం వల్లే తమ కొడుకు చనిపోయాడని, ఘటన సమయంలో సిబ్బంది అందుబాటులో లేరని ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. పిల్లల మధ్య ఘర్షణ జరిగిందా లేక భవనం పైనుండి పడిపోయాడా అనే కోణంలో పోలీసులదర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రగిరిలో క్రీడా వికాస కేంద్రం ప్రారంభానికి సిద్ధం

తిరుపతి చంద్రగిరిలో ఈనెల 15వ తేదీన రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించబోయే స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు క్రీడా వికాస కేంద్రాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని పరిశీలించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని గారు,రవి నాయుడు గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో నిలిచిపోయిన ఈ క్రీడా వికాస కేంద్రాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ నిధులు మంజూరు చేసి తక్కువ సమయంలోనే నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో హాకీ కోర్టు, బాల్ బ్యాడ్మింటన్, ఖో ఖో, కబడ్డీ, ఫుట్బాల్ మరియు బ్యాడ్మింటన్ కోర్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. చంద్రగిరి పరిసర ప్రాంతాల్లోని క్రీడాకారులకు సాధనకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అనంతరం, అధికారులతో కలిసి ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, క్రీడా విభాగ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు టీడీపీలో అంతర్గత విభేదాలు

నందికొట్కూరు టీడీపీ వర్గ విభేదాలు బయటపడ్డాయి. ఎమ్మెల్యే సమక్షంలోనే మాజీ కౌన్సిలర్లు నడిరోడ్డుపై ఒకరినొకరు దూషించుకున్నారు. నా వార్డులో జరిగే కార్యక్రమాలకు నాకు చెప్పడం లేదని ఎమ్మెల్యే జయసూర్యను మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్ అడిగారు. నీకు ఏందిరా చెప్పేది.. అంటూ మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్ పై మరో మాజీ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే జయసూర్య సమక్షంలో నువ్వేనీత అంటే నువ్వేనీత అంటూ ఒకరిని ఒకరు దూషించుకున్నారు. ఎవరి ఏమి చెప్పలేక ఎమ్మెల్యే జయసూర్య అక్కడి నుండి వెళ్లిపోయారు.

## జిల్లాలో విస్తృతమైన కార్డన్ ఁ సెర్చ్

చిత్తూరు ప్రజల భద్రత, రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని, నేరాలు మరియు అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతమైన కార్డన్ ఁ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుమానాస్పద వ్యక్తులపై తనిఖీలు, వాహనాల పరిశీలన, నేరస్థుల కదలికలపై పర్యవేక్షణ, అక్రమ రవాణా నిరోధక చర్యలు చేపట్టారు. శనివారం జరిగిన కార్డన్ ఁ సెర్చ్ ఆపరేషన్లో కార్వేటినగరం మండలం నందు 200 లీటర్ల బెల్లం వాష్ను ధ్వంసం చేశారు. చిత్తూరు 1 టౌన్ పరిధిలో ఒక కారు మరియు 3 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసారు. ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం నేరాలను ముందస్తుగా అరికట్టి, ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచడం. ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడమే ఈ ఆపరేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని అధికారులు పేర్కొన్నారు.

## పూలేకు నివాళులు

హైదరాబాద్ మహాత్మ జ్యోతిరాబాపూలే 199 వ జయంతి పురస్కరించుకొని అంబర్పేటలోని ఆయన విగ్రహానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, మాజీ ఎంపీ వి హనుమంతరావు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసిన నివాళ్ళు అర్పించారు.

జయంతి సందర్భంగా నోటు బుక్స్ పంపిణీ చేశారు.

కిషన్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ తర్వాత మహాత్మా అనే బిరుదాంకితం చేసుకున్న వ్యక్తి జ్యోతిరావు పూలే. జ్యోతిరావు పూలే ఆశయాలతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మహిళా చదువులను ప్రోత్సహించిన వ్యక్తి జ్యోతిరావు పూలే. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రధాని జన గణన చేపడుతున్నట్లు రెడ్డి తెలిపారు..

# జగిత్యాల తర్వాత జనంలోకి కేసీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 11, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ త్వరలో మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రానున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామంలోని మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం లో బీఆర్ఎస్ నేతలు కొప్పుల ఈశ్వర్, ఎల్ రమణ ఆయనతో భేటీ అయ్యారు. అనంత రం ఫామ్‌హౌస్ వద్ద వారు మీడియాతో మాట్లాడారు. ఈనెల 20వ తేదీ లోపే మాజీమంత్రి జీవన్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ సమ క్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలిసి వెళ్లినట్లు తెలిపారు. జగిత్యాలలో భారీ బహి రంగ సభలో ఈ చేరికలు జరగనున్నాయని, రాష్ట్రంలో రైతు సమస్యలు, ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ ఈ సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్లీనరీకి ముందే మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. కేసీఆర్‌తో కలిసి పనిచేయడానికి జీవన్‌రెడ్డి ముందుకు వచ్చారని, ఆయనకు పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. 'అన్నా.. నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని' అని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. -బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో ఎర్రవెల్లి నివాసంలో మాజీమంత్రి జీవన్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న జీవన్‌రెడ్డికి వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు పుష్పగుచ్చాలందించి సాదరంగా ఆహ్వానించారు. కేసీఆర్‌తో కలిసిన సంద ర్భంలో జీవన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. నిరంతరం తన నియోజకవర్గం, జిల్లా ప్రజలు, రైతుల గురించి ఆలోచన చేసే రైతు నాయకుడు, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే మాజీ మంత్రి జీవన్ రెడ్డి., తెలంగాణ సాధకుడు, రైతు బాంధవుడు బీఆర్ఎస్ అధినేత కెసీఆర్ కలయిక సందర్భంగా భావోద్వేగ వాతావరణం నెలకొంది... 'తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు.. అన్నా. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాల్లకైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా వుంది అన్నా..' అంటూ తన మనసులోని మాటను భావోద్వేగంతో వ్యక్తం చేశారు. జీవన్‌రెడ్డిని అప్యాయంగా దగ్గరికి తీసుకున్న కేసీఆర్ హృద యపూర్వకంగా ఆలింగనం చేసుకొని, దుశ్శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. కాసేపు ఇష్టాగోష్టి తర్వాత జీవన్‌రెడ్డి బృందాన్ని లంచ్‌కు కేసీఆర్ ఆహ్వానించారు. ప్రస్తుతం పీసీసీ అనేది కేవలం సీఎం ఆదేశాలను అమలుచేసే ఒక విభాగంగా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'పీసీసీ చేసే తప్పులకు చివరకు ఏఐసీసీని నిందించడం సరికాదని హితవు పలికారు. పార్టీ మాత్రమే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పుడు తిరోగమనంలో పయనిస్తోందని విశ్లేషించారు. అధికార పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి ఎం దుకు వెళ్తున్నానో మీకే తెలియాలంటూ కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించారు. మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అని అన్నారు.. రెండో సంవత్సరం 1 లక్ష ఉద్యోగాలు అని అన్నారు, ఏమైంది? అని ప్రభు త్వాన్ని నిలదీశారు. పదవుల కోసమే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాలంటే తాను ఆరోజే వెళ్ళేవాడినని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందుకు, ప్రజల పక్షాన పోరాడేందుకు తాను బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు నిర్ణయించు కున్నానని జీవన్‌రెడ్డి తెలిపారు. త్వరలోనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ పెట్టి కేసీఆర్ సమక్షంలో తాను బీఆర్ఎస్‌లో చేరుతానని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. దాదాపు 5 గంటలపాటు కేసీఆర్‌తో జీవన్‌రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాలని జీవన్‌రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సాను కూలంగా స్పందించారని సమాచారం.

## స్విమ్స్ లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని శనివారం ఉదయం సీ-ఫార్ బిల్డింగ్ డైరెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ రామ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ గారు హాజరై, జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భరంగా డా? ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే కేవలం ఒక పేరు కాదు, అణగారిన వర్గాల ఆశల కిరణమని, కులం, మతం పేరుతో జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొంటూ అట్టడుగు వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని, అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో ఆయన కృషి యనలేనిదని, తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో భారతదేశపు మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిండం జరిగిందని తెలిపారు. అలాగే జ్యోతిరావు పూలే తన అనుచరులతో కలిసి అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులు పొందెందుకు 'సత్యా సోదక్ సమాజ్' ని స్థాపించడం జరిగిందని పేర్కొన్నారు. ఇది అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడిందన్నారు. ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకొని కులవ్యవస్థ, అంటరానితనం, లింగ వివక్ష వంటి వాటిని సమూలంగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ... జ్యోతి రావు పూలే గారి అడుగుజడల్లో నడుస్తూ, కుల, మత భేద తారతమ్యాన్ని విడనాడి అందరూ సమానంగా మెలగాలని కోరారు. సమాజంలో మహిళల స్థానం పెరగాలంటే విద్య స్వావలంబన అవసరమని స్పష్టం చేశారు. అణగారిన వర్గాల పట్ల ఉన్న వివక్షను తొలగించేందుకు పూలే చేసిన కృషి అపారమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డా. శ్రీహరి రావ్, స్విమ్స్ డీన్ డా? అలోక్ సచన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా? శిల్పా కడియాల, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ దేవరకొండ గోపి. ఎస్టాబ్లిష్ మెంట్ డిప్యూటి డైరెక్టర్ ఆది క్రిష్ణయ్య,, బి.సి. లైజనింగ్ ఆఫీసర్ డా? మధు, ఎ.డి. ఆనంద్ బాబు, ఎస్.సి. ఎస్.టి. లైజనింగ్ ఆఫీసర్ డా? అమరనాథ్, పసల రామ్మూర్తి, ఎ.డి. (పి.ఆర్) రాజశేఖర్, ఎ. డి (జి. యం) రవీంద్ర బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ సునీత, స్విమ్స్ ఉద్యోగ సంఘ నాయకులు మురళీ, బెనర్జీ, గంగాధరమ్, సునీత, అరుణ ఎస్.సి, ఎస్.టి.బి.సి. ఉద్యోగ సంఘ నాయకులు ఇతర ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు:

## మున్సిపల్ కమిషనర్ రవీందర్

### హోటళ్లు,టిఫిన్ సెంటర్లలో తనిఖీలు. రూ.12 వేల జరిమానా



కోరుట్ల: పట్టణంలో ప్రభుత్వం నిషేధించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ హెచ్చరించారు. కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ అధికారులు పట్టణంలోని పలు రెస్టారెంట్లు,హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిషేధిత ప్లాస్టిక్ కవర్లతో పాటు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన యజమానులకు రూ. 12,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పర్యావరణానికి ముప్పుగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని వ్యాపారులు తక్షణమే నిలిపివేయాలన్నారు. ప్లాస్టిక్ బదులు బట్ట సంచులను ప్రోత్సహించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలతో పాటు దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే, ట్రేడ్ లైసెన్స్ గడువు ముగిసిన వారు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించారు. వ్యాపార సంస్థల నుంచి వెలువడే వ్యర్థాలను తడి,పొడి,హానికరమైన చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కమిషనర్ స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే ఎస్ డబ్ల్యు యం -2019 చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్,అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు మహేష్, హేమంత్,జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీతో బీసీవై కలిసి పోటీ...

విజయవాడ, ఏప్రిల్ 11, రాజకీయాల్లో ఎవరు ఎప్పుడు ఏ స్థితిలో ఉంటారో చెప్పలేము. ఎందుకంటే ఒకసారి ఓటమి ఎదురవుతుంది. మరోసారి గెలుపు తలుపు తడుతుంది. అయితే రాజకీయ అవసరాలు కూడా అంతే. ఎవరితో ఏ అవసరం వస్తుందో చెప్పలేం కూడా. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అదే పరిస్థితి. ప్రత్యర్థి పార్టీలను ఓ రేంజ్ లో వేసుకోవడం వైసీపీకి తెలిసినంతగా మరొకరికి తెలియదు. అయితే ఈ విషయంలో జనసేన కూడా బాధితురాలు. ఎందుకంటే జనసేన ను టార్గెట్ చేసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రచారం అంటూ లేదు. మొన్న జనసేన సంపూర్ణ విజయం, వైయస్సార్ కాంగ్రెస్ దారుణ ఓటమితో ఈ ప్రచారం కొట్టుకెళ్లిపోయింది. కానీ ఇప్పుడు అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారత చైతన్య యువజన పార్టీ.. అలియాస్ బిసివై పార్టీపై ఆధారపడుతోందన్న టాక్ ప్రారంభం అయింది. ఆ పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాట్లాడుతుండడం కొత్త రాజకీయ పరిణామం. చిత్తూరు జిల్లాకు చెందిన బోడె రామచంద్ర యాదవ్ భారత యువజన చైతన్య పార్టీని ఏర్పాటు చేశారు. బడుగులకు రాజ్యాధికారం అన్న నినాదంతో ఈ పార్టీని స్థాపించారు. పారిశ్రామికవేత్త అయిన బోడే రామచంద్ర యాదవ్ కు కేంద్రంలో మంచి పట్టు ఉంది. 2019 ఎన్నికల కు ముందు పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి జనసేన తరఫున పుంగనూరు నుంచి పోటీ చేశారు. కానీ ఓటమి ఎదురయింది. కనీసం డిపాజిట్లు రాలేదు. అయితే తరువాత భారత చైతన్య యువజన పార్టీని ఏర్పాటు చేశారు. కానీ అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బీసీవై పార్టీని టార్గెట్ చేశారు. పలుమార్లు బోడే రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి కూడా జరిగింది. కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని టార్గెట్ చేస్తూ చంద్రబాబు బీసీవై పార్టీ వెనుక ఉన్నారనేది అప్పట్లో ఒక విమర్శ. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయితే బోడె రామచంద్ర యాదవ్ పై ఓ రేంజ్ లో విరుచుకు పడేవారు. ఆయన పేరును ప్రస్తావించేందుకు కూడా ఇష్టపడేవారు కాదు. పూజకు పనికిరాని పువ్వు అని సంబోధించేవారు. గతంలో బోడె రామచంద్ర యాదవ్ పై దాడి జరిగినప్పుడు అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఖండించారు. ఒక సాధారణ నేతగా ఉన్న బోడె రామచంద్ర యాదవ్ విషయంలో ప్రతిపక్ష నేత స్పందించడం అప్పట్లో ఒక సంచలనమే. కనీసం బీసీవై పార్టీ ఒక పార్టీయేనా అని వ్యాఖ్యానించేవారు వైసీపీ సామాన్య కార్యకర్తలు.. కానీ ఇటీవల ఎందుకో బోడె రామచంద్ర యాదవ్ రూట్ మారింది. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వాన్ని విపరీతంగా వ్యతిరేకిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి విషయంలో సానుకూలంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి కట్టాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. అందులో భాగంగానే బీసీవై పార్టీని కూటమి ప్రభుత్వంపై ఉసిగొల్పుతున్నారన్న టాక్ పొలిటికల్ వర్గాల్లో ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# పూలే ఆశయాలు, స్ఫూర్తి రాబోయే తరాలకు అందించాలి ఎంపీ ఈటల రాజేందర్






మేడ్చల్ ఏప్రిల్ 11:
మేడ్చల్ జిల్లా
జవహర్ నగర్ లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ఆయా విగ్రహానికి పులా మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
సమాజంలో ఉన్న అంతరాలు, వివక్ష, దోపిడీ, దౌర్జన్యాలకు వెతిరేకంగా...పేద ప్రజానీకాన్ని ఐక్యం చేసి ఉద్యమం చేసిన మహానీయుడు మహాత్మ జ్యోతిబాపూలే.

ఈ దేశం గర్వించే ముద్దుబిడ్డ, ఈ దేశానికే రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గారికి గురువుగా, మార్గదర్శకంగా నిలిచిన మహానీయుడు మహాత్మ జ్యోతిబాపూలే.

పూలే సతీమణి సావిత్రిబా పూలే మహిళలకు విద్య ఉండకూడదని నిషేదించిన నాడు...దేశంలో మహిళలకు చదువు ఉంటేనే సమాజం బాగుపడుతుంది అని నమ్మి... ఆనాటి ఉన్మాదానికి వ్యతిరేకంగా, సనాతన పద్ధతులకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆడపిల్లలకు చదువు చెప్పిన మొట్టమొదటి గురువు సావిత్రిబాయి పూలే. ఆనాడు మహిళలకు చదువు నేర్పించారు కాబట్టే ఇవాళ కల్పన చావ్లా, ఇందిరా గాంధీ, IAS, IPS, ఇలా అన్ని రంగాలలో మగవాళ్లకు పోటీపడే శక్తీ, సత్తా వచ్చిందన్నారు.

నరేంద్ర మోడీ లోకల్ బాడీస్ లోనే రిజర్వేషన్ లు కాకుండా చట్టసభలలో కూడా మహిళలకు 33% రిజర్వేషన్ ను చేసారు...అలాంటి చట్టం రావటానికి కారణం సావిత్రిబా పూలే . అసెంబ్లీ, పార్లమెంట్లో కూడా ఈ దేశహితం కోసం జరిగే చట్ట నిర్మాణంలో కూడా మహిళలు ఉండాలని నరేంద్ర మోడీ సంకల్పం గొప్ప సంకల్పంగా భావిస్తున్నానన్నారు.

జవహర్ నగర్ లో రాజు , వారి పాలకమండలి పూలే గారి 199వ జయంతి సందర్భంగా పూలే విగ్రహాన్ని ఆవిష్కరించుకొని..ఆ మహనీయుని యొక్క ఆశయాలు, స్ఫూర్తి రాబోయే తరాలకు అందించాల్సిన అవసరం ఉంది. త్యాగాలకు మారుపేరు, సమాజంలో జరుగుతున్న అక్రమాలపై పోరాడిన వాడు, దేశ శ్రేయస్సు కోసం సమాజం కోసం పాటుపడిన మహనీయుడు కాబట్టి అయన విగ్రహాన్ని చూసినప్పుడల్ల బాలాజీ నగర్ ప్రజానీకానికి అయన ఆశయాలు, పోరాటపటిమ, సమాజానికి చేసిన సేవ గుర్తుకు రావాలిని అందులో కొంతనైనా మనం అలమార్చుకొని ముందుకు పోవాలని కోరుకుంటున్నాను.

ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు జోగారావు,వంశరాజ్ మల్లేష్, కమల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాణిక్ రెడ్డి, వేణుగోపాల్, మహిపాల్ రెడ్డి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా పూలేకు సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు సవిత, అనగాని సత్యప్రసాద్, పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు, బీసీ నేతలు ఘన నివాళులు అర్పించారు. మహాత్మ పూలే ఆశయ సాధనకు కృషి చేద్దామని సీఎం పిలుపునిచ్చారు.

# బీసీ ఉప కోటా కోసం కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా ఉద్యమం కవిత



హైదరాబాద్ మహత్యా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, జాగృతి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పూలే మళ్లీ పుట్టాడా అనే స్థాయిలో జాగృతి బీసీల కోసం పని చేస్తుంది. మహిళ రిజర్వేషన్ల బిల్లులో బీసీ ఉపకోటా లేకపోవటమంటే పాలకులకు భయం లేనట్లే. బీసీ ఉప కోటా కోసం కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా ఉద్యమం చేద్దామని అన్నారు.

బీసీ ఉపకోటా వచ్చే వరకు కూడా జాగృతి పోరాటం కొనసాగిస్తుంది. మహత్మా పూలే విగ్రహ ఏర్పాటులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది . ఆయన ఆశయాలను సాధించేలా పోరాటం చేయటమే నిజమైన నివాళి. చట్టసభల్లో మహిళా కోటాలో బీసీ మహిళలకు ఉప కోటా కోసం పూలే మళ్లీ పుట్టారా అన్నట్లుగా కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుంది. ఈ నెల 16, 17, 18 న మహిళ బిల్లుపై పార్లమెంట్ లో చర్చ జరగనుంది. అవసరమైతే ఢిల్లీకి వెళ్లి అన్ని పార్టీల వారితో ఈ అంశంపై మాట్లాడుతా. అధికారం, ఎంపీల బలం ఉందని ఇప్పుడు బిల్లు పాస్ చేసుకుంటే చూస్తూ ఊరుకోం. బీసీ మహిళలకు ఉపకోటా వచ్చే వరకు పోరాటం చేస్తాం. పూలే విగ్రహాన్ని ఆయన జయంతి రోజు వరకు పూర్తి చేయాలని మనం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చాం. కానీ ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇప్పటికీ కూడా విగ్రహం ఏర్పాటు చేయలేదు. అసెంబ్లీలో పూలే విగ్రహం పెట్టాలని కోరితే ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పారు. ఇది పాక్షిక విజయమే అయిన సరే ట్యాంక్ బండ్ వద్ద పూలే గారి విగ్రహం పెట్టాలని కోరామని అన్నారు. కానీ ఇప్పటి వరకు కూడా విగ్రహాన్ని పూర్తి చేయలేదు. అంబేద్కర్ జయంతి నాటికైనా పూలే విగ్రహాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నా. మహత్మా జ్యోతిరావు పూలే ఎన్ని కష్టాలు వచ్చిన సరే వెన్ను చూపకుండా పోరాడిన త్యాగధనులు. ఏ విప్లవం వచ్చిన సరే త్యాగం పునాదిగా ఉంటుంది. సమాజంలో మార్పు తేవాలంటే ముందు ఆ మార్పు మన నుంచే మొదలుకావాలి. మనం చేపట్టే బాట కూడా ముళ్లబాట మాదిరిగానే ఉంటుంది. ముందు మనల్ని ఒప్పుకోరు. పూలే కి కూడా అదే జరిగింది. ఎన్ని అవమానాలు ఎదురైన సరే ఆయన నమ్ముకున్న తోవను వదలిపెట్టలేదు. అందుకే ఇన్నేళ్ల తర్వాత కూడా ఆయనను మనం గుర్తు చేసుకుంటున్నాం. పూలే కి నిజమైన నివాళి అంటే ఆయన చెప్పిన సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పనిచేయటమేనని అన్నారు.

# ఈ నెల 20 న జగిత్యాలలో కేసీఆర్ సభ సభాస్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభకు సంబంధించి మోతె రోడ్డు పక్కన గల స్థలాన్ని మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రెండేళ్లలోనే రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక్కటినీ కూడా నెరవేర్చలేదన్నారు.

జగిత్యాల సభతో ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని తెలిపారు. జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. జగిత్యాల సభను భారీగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని, లక్ష మందితో సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, లోక బాపురెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి ప్రాణం పోసిన మహానేత పూలే

## కోర్టులో పూలే 199వ జయంతి వేడుకలు

## వేములవాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్

వేములవాడ (ఏప్రిల్ 11): సామాజిక సమానత్వానికి ప్రాణం పోసిన మహానేత జ్యోతిబాపూలే అని వేములవాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్ అన్నారు. పూలే 199వ జయంతిని పురస్కరించుకొని శనివారం కోర్టులో న్యాయవాదులు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడిగా పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం,పొత్తూరి అనిల్ కుమార్,పెంట రాజు,పార్లపెల్లి అంజయ్య,నక్క



దివాకర్,సుంకపాక నవీన్,మారుమొకం అనిల్ కుమార్,వోద్యారపు వేణు కుమార్,గుడిపెల్లి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషన్ అభియాన్ కార్యక్రమం



వేములవాడ (ఏప్రిల్ 11) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ ముత్త సంజన మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహారాలు పిల్లలకు మరియు గర్భిణీ మహిళలకు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్పర్సన్ మిరియా,పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీలత,అంగన్వాడీ టీచర్ మంద పద్మ, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి. ఈరోజు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి సేవలను ఘనంగా స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం మరియు విద్యా ప్రాధాన్యత కోసం మహాత్మా పూలే చేసిన విశిష్ట కృషి యావత్ సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ రామావత్ వాల్యానాయక్ , ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్ నాయక్ , విష్ణు నాయక్మాజీ ఎంపీ కృష్ణ నాయక్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కసికట్టుగా ఉద్యమించి పోరాడుతూనే సాధ్యం

## లక్షెట్టిపేట నియోజకవర్గం సాధన కోసం అన్ని మండల నాయకులు కృషి చేయాలి

## జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ చుంచు రాజ్ కిరణ్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట నియోజకవర్గం సాధన కోసం అన్ని మండలాల ప్రజలు నాయకులు కలిసికట్టుగా ఉద్యమించాలని పోరాడితేనే సాధ్యం జేఏసీ కన్వీనర్ పిలుపునిచ్చారు. శనివారం ఈ సందర్భంగా లక్షెట్టిపేట పునర్విభజన జేఏసీ కమిటీ అధ్యక్షుడిగా చుంచు రాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. లక్షెట్టిపేట విశ్రాంతి భవనంలో నిర్వహించిన పునర్విభజన నియోజకవర్గ జేఏసీ సమావేశంలో జేఏసీ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ...గనుల సంకల్పం లక్షెట్టిపేట నియోజకవర్గం ఎంతో చరిత్ర కలిగినటువంటి కాలంలో ఎంతో చరిత్ర కలిగినటువంటి పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ లో ఒక పేరుగాంచినటు వంటి అసెంబ్లీ నియోజకవర్గంలో లక్షెట్టిపేట కార్యక్రమమైన దశాబ్ద కాలంగా ఎంతో దగాకు గురైంది,అలాంటి లక్షెట్టిపేట నియోజకవర్గం కనుమరుగు అయిందని అన్నారు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం డి లిమిటేషన్ కార్యక్రమం తీసుకుందో లక్షెట్టిపేట టౌన్,లక్షెట్టిపేట మండలం,లక్షెట్టిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో మా లక్షెట్టిపేట ఆకాంక్షిస్తుంది తీసుకున్న సందర్భంగా అసెంబ్లీ కార్యక్రమంలో జన్నారం హాజీపూర్ దండేపల్లి మండలంలోని అందరూ కలిసి జేఏసీ వేదిక ఏర్పడుచుకుంన్నా నివేదికను అందరం కలిసి పోరాడాలని అన్నారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ...కుల మతలకు అతీతంగా ఏర్పాటు చేసిన ఈ వేదికను మంచి వేదికగా అనుకొని మంచి నిర్ణయంగా తీసుకున్న అన్ని పార్టీల నాయకులతో ఈ సమావేశం ఏర్పాటు చేసిన పెద్దలకు ధన్యవాదములు,ఈ పోరాటం లక్షెట్టిపేట అసెంబ్లీ నియోజకవర్గం పునర్విభజన అయ్యేంతవరకు ఇలాగే కలిసిమెలిసి పోరడాలన్ని పిలుపునిచ్చారు. గాంధీ చౌరస్తాలో ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లక్షెట్టిపేట టౌన్,లక్షెట్టిపేట మండలం,దండేపల్లి,జన్నారం,హాజీపూర్,మండల లోని అన్ని పార్టీల నాయకులు,జెఏసి నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన..

**కూకట్పల్లి (ప్రజాబలం ) ఏప్రిల్ 11:**నేటి బాలలే రేపటి పౌరులు.. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు కూడా అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సిఐ నరసింహారాజు పిలుపునిచ్చారు. స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించడం నేటి డిజిటల్ కాలంలో చాలా ముఖ్యమని గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లను క్లిక్ చేయటం, వ్యక్తిగత సమాచారాన్ని (పాస్‌వర్డ్‌లు, చిరునామా) సోషల్ మీడియాలో షేర్ చేస్తే వచ్చే ఉపాద్రవాలు, వాటి పట్ల జాగ్రత్తగా ఉండడం వంటివి ముఖ్యమైన జాగ్రత్తలను బాలానగర్ సిఐ నర్సింహా రాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు.



బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ లో సైబరక్రైమ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలపాలిని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పుడూ బలమైన, ప్రత్యేకమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీయం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు.

సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఈమెయిల్‌లు, మెసేజ్‌లలోని అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకూడదని హెచ్చరించారు. ఫోటోలు, వీడియోలు,బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దు. ఆన్‌లైన్‌లో ఎవరైనా వేధించినా, భయపెట్టినా వెంటనే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎస్ఐ సరిత రెడ్డి, స్కూల్ కరెస్పాండంట్ వినోద్ కుమార్, టీచర్స్, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ కు గురైవ్యక్తి మృతి.



సి. బెలగల్ ఏప్రిల్ 11 విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చింతమాను పల్లె గ్రామానికి చెందిన చాకలి గోపాల్ 37సం, రోజువారి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. రోజువారి పనుల నిమిత్తం శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో గ్రామ శివారులోని పొలం లో మొక్కజొన్న మేత ను ట్రాక్టర్లో లోడింగ్ చేసుకొని తమ గ్రామానికి తిరిగి వస్తుండగా పొలాలలోని విద్యుత్ వైర్లు తగిలి కరెంట్ షాక్ కు ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. దీనిని గమనించిన తోటి కూలీలు ప్రథమ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి లోపే మృతి చెందాడు. మృతునికి భార్య ఉరుకు నీ దమ్మ , ఒక కుమారుడు సంతానం.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

మహబూబ్ నగర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ? 99 రోజుల కార్యచరణలో భాగంగా, మహబూబ్నగర్ టౌన్లోని క్లాక్ టవర్ కూడలి నుండి తెలంగాణ చౌరస్తా వరకు ఈగల్ ఫోర్స్ మరియు మహబూబ్నగర్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి.జానకి, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును కాపాడుకోవాలంటే మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని, సమాజం మొత్తం కలిసి డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలని సూచించారు. మెడికల్ షాప్ నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ ఔషధాల విక్రయం జరపాలని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబం మరియు సమాజంపై తీవ్రమైన ప్రభావం ఉంటుందని తెలిపారు. డ్రగ్స్ పై సమాచారం ఉన్న వారు పోలీసులకు తెలియజేయాలని, డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వ్యతిరేక పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ ర్యాలీలో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొనగా, మెడికల్ షాప్ నిర్వాహకులు, సిబ్బంది మరియు ఫార్మా కాలేజ్ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** సామాజిక విప్లవానికి పునాదుల వేసిన ఉద్యమకారుడు, దేశం కోసం బతికి, విలువలను బతికించిన మహనీయుడు బానిసత్వంలోని ప్రజలకు బతుకు బాట చూపిన ఆదర్శనీయుడు సహచరి సావిత్రిబాయితో కలిసి బాలికలకు విద్యనేర్పిన మార్గదర్శి మహాత్మా జ్యోతిబా పులే గారి జయంతి సందర్భంగా సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాళవేసి నివాళర్పించిన ఆర్ ఎ వినోద్‌కూమార్, శ్రీనివాసచారి,శేఖర్ చారి తదితరులు

# కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి పూలే 199వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం చిన్నతనం నుంచి సామాజిక అసమానతలను చూసి చెల్లించిపోయి కుల వ్యవస్థను వ్యతిరేకించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా వ్యక్తి జ్యోతిరావు పూలే అని, కామేపల్లి మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్, మేకల మల్లిబాబు యాదవ్ అభివర్ణించారు.

మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి అగ్రకులాలు ఆదిపత్యం తో అహంకారంతో అణగారిన వర్గాలను చులకనగా చేసి, చదువుకుంటే ఎక్కడ విజ్ఞానాన్ని పెంచుకుంటారేమోనని భయం చేత కనీసం పాఠశాలకు కూడా రానీయని దుస్థితి ఏర్పడిందని, బానిసలుగా వెట్టి చాకిరీలుగా మాత్రమే ఉండాలని, అంటరాని వారిగా పరిగణించేవారని, వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని స్త్రీ విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం, హక్కుల కోసం పోరాడి న యోధుడు పూలే అనే పేర్కొన్నారు. స్త్రీలకు విద్య ఉంటే ఆ కుటుంబంలో వెలుగు వస్తుందని భావించి తన సతీమణి సావిత్రిబాయి పూలే తో ఒక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని,



అణగారిన వర్గాల కోసం సత్యశోధక సమాజ్ అనే సంస్థను స్థాపించి, గులాం గిరి రైతు గోడు అనే రచనల ద్వారా కులతత్వ నిర్మూలన వ్యవస్థకు కృషి చేశారన్నారు. ఈ రోజులలో వ్యవస్థ కొంత మారినప్పటికీ ఇంకా కుల వివక్ష తగ్గలేదని, పూలే స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఏకం కావలసిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు నాయక్, ముదిరాజ్ సంఘం మండల నాయకులు శీలం పుల్లయ్య, మైనార్టీ నాయకులు షేక్ అక్బర్,మేకల లక్ష్మీనారాయణ, బాదావత్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు

# గాయపడ్డ పోలీసులను పరామర్శించిన జిల్లా ఎస్పీ నచికిత్ విశ్వనాథ్.





కడప జిల్లాకాజీపేట మండలం రంగాపురం కు చెందిన కీర్తన హత్య కేసు నిందితుడు అయినా వెంకటేష్ చేతిలో గాయపడ్డ పోలీసులను శనివారం కడప జిల్లా ఎస్పీ నచికిత్ విశ్వనాథ్ తో, పాటు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ లు పరామర్శించారు.. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిందితుడు వెంకటేష్ చేతిలో గాయపడిన కాజీపేట పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీసులు శివయ్య, నరసింహుల తో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని కల్పించామన్నారు. సంబంధిత ఆసుపత్రి డాక్టర్లతో ఎస్పీ మాట్లాడి నా కానిస్టేబుల్ లకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కీర్తన అనే అమ్మాయిని నిందితుడు వెంకటేష్ ఘోరంగా హత్య చేశాడని ఆయన పేర్కొన్నారు. ఈ హత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని తెలుస్తోందన్నారు. కీర్తన అనే అమ్మాయి ఇంట్లో ఒంటరిగా ఉండడం గమనించి అమ్మాయి తల్లిదండ్రులు ఎవరు లేరని ఆ అమ్మాయి ఒక్కటే ఉండటానికి గమనించిన వెంకటేష్ అనే నిందితుడు ఈ హత్యకు పాల్పడ్డాడని జిల్లా ఎస్పీ తెలిపారు. గాయపడిన అమ్మాయి కీర్తన ను చికిత్స కోసం హాస్పిటల్ కి తీసుకెళ్తూ ఉండగా మార్గమధ్యంలో మరణించింది అన్నారు. అయితే నిందితున్ని సురక్షిత ప్రాంతానికి మా పోలీసులు తరలిస్తుండగా మధ్యలో పారిపోయేందుకు నిందితుడు ప్రయత్నించాడని అప్పటికే అప్రమత్తమైన కాజీపేట పోలీస్ స్టేషన్ పోలీసులు నిందితుడి కోసం గాలించడం మొదలు పెట్టారన్నారు. ఆ సమయంలోనే నిందితుడు వెంకటేష్ పోలీసులపై కత్తితో తిరగబడ్డారని అప్పుడే మా పోలీసులకు పలు గాయాలయ్యాయని ఎస్పీ పేర్కొన్నారు.

అయినా నిందితుడు పారిపోకుండా ఉండాలంటూ పోలీసులు ఎన్నిసార్లు హెచ్చరిక జారీచేసిన నిందితుడు మా వారికి సహకరించలేదని ఆయన పేర్కొన్నారు. నిందితుడు పారిపోతున్న తరుణంలో కాజీపేట పోలీసులు రెండు రౌండ్లు కాల్పులు జరిపారని అందులో ఒక రౌండ్ గాలిలోకి మరో రౌండ్ నిందితుడికి కాలిపై కాల్చారని ఆయన పేర్కొన్నారు. కాలికి గాయమైన నిందితుడిని మా పోలీసులు అదుపులోకి తీసుకొని చికిత్స కోసం కడప రిమ్స్కు తరలించి తగు వైద్యాన్ని అందించారన్నారు. కడప జిల్లాలో మహిళల పట్ల ఎటువంటి నేరాలకు పాల్పడిన అటువంటి వారిపై గట్టి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నచికత్ విశ్వనాథ్ తీవ్రంగా హెచ్చరించారు. పోలీసుల మీద ఎవరైనా నిందితులు తిరగబడితే ధైర్యంగా ఎదుర్కొంటామని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల రక్షణ రౌడీషీటర్ల పై గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. క్రిమినల్ చర్యల కు పాల్పడుతున్న ఎంతటి పెద్దవారినైనా సరే కడప పోలీసులు ఉపేక్షించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్యగావింపబడ్డ కీర్తన తల్లిదండ్రులతో తాను మాట్లాడడం జరిగిందని నిందితునికి కఠిన శిక్ష పడేందుకు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. మృతురాలి కుటుంబానికి అటు ప్రభుత్వము నుండి ఇటు పోలీసు ఉన్నతాధికారుల నుండి అండగా ఉంటామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎవరైనా క్రిమినల్ చర్యలకు పాల్పడితే కడప జిల్లా పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తో పాటు సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మనుగడలో లేకపోవడంతో తుప్పు పట్టిన పోస్ట్ బాక్సులు

## వాట్సాప్ యుగం వాడక లోకి రావడంతో మూలకు పడ్డ 185 సంవత్సరాల సమాచార పోస్ట్ బాక్సులు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 11. 04..2026** 185 సంవత్సరాల చరిత్ర కలిగిన సమాచార వ్యవస్థ భారతదేశంలో పెద్దదైన తపాలా తంత కార్యాలు ఈ వాట్సాప్ యుగం రావడంతో మూలకు పడ్డాయి సెల్ఫోన్ సమాచార వ్యవస్థ లేనప్పుడు పట్టణాలలో పల్లెల్లో గ్రామాలలో ఏ ఊరిలో చూసిన ఏదో ఒక ప్రక్క చెట్టుకు వేలాడుతూ ఎర్రటి డబ్బాతో కనబడే ఆ బాక్స్ అప్పుడు సమాచార వ్యవస్థలో ముందదుగులో ఉండేది ఏదైనా సమాచారం కుటుంబ సభ్యులకు తెలపాలన్న అధికారికంగా అధికారులకు తెలపాలన్న అప్పటి పరిస్థితుల్లో ఈ పోస్ట్ ఆఫీస్ ప్రజలందరికీ ముఖ్య ఆధారం కుటుంబ సభ్యులకు అధికారులకు పెద్దలకు రాసే ఉత్తరంలో మర్యాదపూర్వకంగా పూజ్యులైన గౌరవనీయులైన పెద్దలైన ప్రియమైన అనే పదాలతో ఎదుటివారి హృదయాలను అద్దుకునే విధంగా సంభాషణ పదాలతో లిఖించబడి ఉండే పదాలు మనకు ఈరోజు కనుమరుగైపోయాయి ఇప్పుడు వాట్సాప్ యుగంలో






రారా పోరా అనే పదాలు తప్ప మర్యాదపూర్వకంగా పలకరింపు మాటలు లేకుండా పోయాయి రానున్న కాలంలో మరి ఏ విధంగా మారుతుందో మనమే అర్థం చేసుకోవచ్చు ఉత్తరం వచ్చిందంటే పోస్ట్ మ్యాన్ ఇంటి వద్దకు వచ్చి పోస్ట్ పోస్ట్ అని పిలవగానే ఇంటిలో ఉన్న వారిని హడావుడిగా ఇంటి ముందుకు తీసుకువచ్చే సమాచారం కోసం ఎదురుచూస్తూ ఉండేవారు ఇంటికి పోస్టు వచ్చిందంటే మాకెందుకు రాలేదు అని ఆలోచనలో చాలామంది ఉండేవారు అలాంటి పరిస్థితి ఇప్పుడు లేకుండా పోయింది సమాచార వ్యవస్థ అభివృద్ధి చెందడంతో ఇక్కడున్న వ్యక్తి అమెరికాలో ఉన్న వ్యక్తులను కూడా చూస్తూ మాట్లాడే పరిస్థితి ఈరోజు అభివృద్ధి చెందింది మనం ఎంత అభివృద్ధి చెందిన మనకు దారి చూపిన వాటిని మనం ఎప్పుడూ మర్చిపోకుండా ఉండాలని మా చిన్న ఆశ

# మానవత్వం చాటుకున్న ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## దశదినకర్మకు 25 కేజీల బియ్యం 7100/-రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**ములుగు జిల్లా ప్రజా బలం ప్రతినిధి ఏప్రిల్ 11 04 2026**మంత్రి సీతక్క గారి ఆదేశాలమేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమట రఘు గారి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ఏటూరునాగారం మండలంలోని రాంనగర్ కోయాగూడ ఎల్లాపూర్ లో తోట నర్సయ్య అనారోగ్యం తో ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి,అతని చిత్రపటానికి పూలమాల చేసి శనివారం వారి దశదినకర్మకు వారి తల్లి గాలేమ్మ,కుమారుదు శశి కుమార్ కు గారికి 7100 రూపాయలు 25 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో అందించడం జరిగింది...



ఈ కార్యక్రమం లో అల్లావారి ఘనపురం సర్పంచ్ పలక చిన్నన్న చల్పక సర్పంచ్ అట్టం రాంబాబు బొల్లె గాలిబు. బొల్లె పెద్దన్న. గడబోయిన శ్రీకాంత్. బద్ది మహేందర్.గద్దె జయకృష్ణ. తోట ప్రశాంత్. ఉప్పల బాలకృష్ణ. కందుకూరి మనోజ్.బొల్లె రాజేందర్. గార నవీన్. బల్లె లచ్చబాబు. ఆవుల నరసయ్య. దర్రా నాగేశ్వరరావు. ఆవుల కృష్ణ. బద్ది మహేష్. గార నరేంద్ర. బొల్లె వెంకటేశ్వర్లు. అల్లి స్వామి. అల్లి సాయి. రామన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు. గార మహేష్. దీజ ఒవశ్రీ మండల అధ్యక్షుడు కుదురుపాక శ్రీను తోట స్వప్న. బద్ది సమ్మక్క. తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్ షాప్ యజమాని



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 11**ఎండలో ప్రయాణించిన బాటసారిలకు చల్లటి నీరు అందించే ఉద్దేశంతోఏటూరు నాగారం మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ లోపల శంకర్ ఇంజనీరింగ్ వర్క్ షాప్ యజమాని కప్పు శంకర్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన షాప్ ముందు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో శీలం విజయ్ కుమార్, మానగాని రాజు,హోటల్ మల్లయ్య,షబ్బీర్, దుర్గందుర్గారావు, శేఖర్, పాలకుర్తి విజయ్ వార్డు సభ్యులు బాబా తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ దేవాయలంలో హరీష్ రావు పూజలు

సిద్దిపేట హనుమాన్ మాలధారణ ప్రారంభం అయిన నేపథ్యంలో సిద్దిపేటలో రామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయంలో జరిగిన హనుమాన్ మాలధారణ స్వాముల భిక్షా కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకొని వెండి ఆభరణాలు సమర్పించారు.

# ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేసి చూపిస్తున్న బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు .

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 11 కన్నయిగూడెం** మంత్రి సీతక్క గారి చొరవతో సుమారు 15 నుండి 20 సంవత్సరాలుగా నిరుపయోగం లో ఉన్న రోడ్డును గ్రావెల్ వర్క్ తో మోరమ్ తో మరమ్మత్తులు చేసిన రోడ్



కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామ సర్పంచ్ జాడి రాంబాబు గారి ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం ఎస్టీ కాలనీలో సుమారు 15 నుండి 20 సంవత్సరాలుగా గ్రామస్తులు నడవలేని రోడ్డును మంత్రి వర్యులు సీతక్క గారి ప్రత్యేక చొరవతో అలాగే డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్, యువనేత కుంజా సూర్య ఆదేశాలతో ఈరోజు డోజర్ మరియు జేసీబీ తో ముల్ల కంపలు, చెట్లను తొలగించి మొరంతో మరమ్మత్తులు వేశారు అలాగే లక్ష్మి దేవర గుడి వరకు రోడ్డు పోశారు మరి కొద్దీ రోజులల్లోనే సీసీ రోడ్స్ నిర్మించి మరింత అభివృద్ధి చేస్తా అని హామీ ఇచ్చారు దీనితో బుట్టాయిగూడెం గ్రామస్తులు సర్పంచ్ కు అభినందనలు తెలిపారు

ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం వార్డు మెంబెర్స్ కుమ్మరి కుమార్, సునార్కని ఆనందరవు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు,కన్నాయిగూడెం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేర్ప పగిడయ్య,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆలం రాంబాబు, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాందర్ల నర్సింగరావు, యూత్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్, యూత్ నాయకులు జనగాం నరేష్, జాడి హరీష్, కావిరి లక్ష్మినారాయణ, సునార్కని రమేష్, కుమ్మరి కోటేష్,దుర్గం చంద్రమోహన్, కుమ్మరి రవి, సునార్కని విజయ్, బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మంత్రి చేతుల మీదుగా పోషణ్ పక్వాడ కార్యక్రమం ప్రారంభం




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 11 04 2026**"అమ్మ మాట – అంగన్వాడీ బాట"తోనే ఆరోగ్యవంతమైన తెలంగాణను నిర్మించడం జరుగుతుందని,జంక్ ఫుడ్కు స్వస్తి చెప్తూ ఇంటి వంటకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం ఏర్పాటు చేశారు

శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని ఐ లవ్ ములుగు థీమ్ వద్ద పోషణ్ పక్వాడ కార్యక్రమం అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

అనంతరం ములుగు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్, పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించి పద్మశాలి భవన్ లో ఏర్పాటుచేసిన పోషణ్ పక్వాడ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా ఐసీడీఎస్ విభాగం ఆధ్వర్యంలో 'పోషణ్ పక్వాడా' (పోషకాహార మాసోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు 15 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.



పోషకాహార లోపంపై మనం భుజించే ఆహారంలో పోషక విలువలు తగ్గడం, కల్తీ ఆహారం, జంక్ ఫుడ్ తినడం అలవాట్ల వలన చిన్న వయసులోనే పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని,బయట దొరికే జంక్ ఫుడ్ పిల్లలకు విషంతో సమానమని, తల్లులు తమ చేతులతో వండిన నాణ్యమైన ఆహారాన్నే పిల్లలకు అందించాలని పిలుపునిచ్చారు.

గర్భిణీ స్త్రీలు బాలింతలు రోడ్ల మీద దొరికే ఆహారాన్ని కాకుండా, ఎలాంటి పురుగుమందులు లేని, కల్తీ లేని పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల తల్లితో పాటు బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.

పిల్లలకు చిన్న వయసులోనే సెల్ ఫోన్లు అలవాటు చేయడం వల్ల వారి కంటి చూపు దెబ్బతినడమే కాకుండా, మానసిక వికాసం కుంటుపడుతుందని, తల్లిదండ్రులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు.

"అమ్మ మాట – అంగన్వాడీ బాట" అనే నినాదంతో ప్రతి అంగన్వాడీ సెంటర్ ద్వారా నాణ్యమైన ఆహారం అందించడమే కాకుండా, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ డిపార్ట్మెంట్ నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

ఎండల తీవ్రత దృష్ట్యా నిత్యం వివిధ సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్ కు వచ్చే ప్రజల దాహార్తి తీర్చడం కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద, ప్రయాణికుల దృష్ట్యా పాత బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వృద్ధులు చిన్నపిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అవసరం మేరకే నీటిని వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్, డిడబ్ల్యూఓ ప్రేమలత, సిడిపిఓ శిరీష, స్థానిక కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సంస్కరణకు మార్గదర్శకుడు మహాత్మ జ్యోతిరావు పూలే మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఎస్పీ డి.జానకి,

మహబూబ్నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని మహాత్మ పూలే గారి సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడని తెలిపారు. కుల వివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన నిరంతరం పోరాడారని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.

ముఖ్యంగా మహిళల సాధికారత కోసం ఆయన చేసిన కృషి అపారమని ఎస్పీ గారు తెలిపారు. ఆ కాలంలో మహిళలకు విద్య అనేది అందుబాటులో లేకపోయినప్పటికీ, మహిళలు చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని విశ్వసించిన మహాత్మ పూలే , తన సతీమణి సావిత్రిబాయి పూలే తో కలిసి బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించడం ద్వారా చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.

అలాగే బాల్యవివాహాలు, స్త్రీలపై అన్యాయం, అణచివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ మహిళలకు సమాన హక్కులు కల్పించాలని ఆయన చేసిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మహిళా విద్య, స్వాభిమానం, సమానత్వం అనే విలువలు ప్రతి ఒక్కరూ పాటించాల్సినవని సూచించారు.ప్రజలకు సేవ చేయడం పోలీసు శాఖ ప్రధాన కర్తవ్యమని, మహాత్మ పూలే ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, న్యాయం పరిరక్షణలో కట్టుబడి పనిచేయాలని ఎస్పీ పోలీసు సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి ఔః రత్నం, ఆఅఖీః ఆూఖ రమణా రెడ్డి, ఖీఎ కృష్ణయ్య మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మోతాదు ప్రకారమే ఔషధాలు వినియోగించాలి.

## యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్)పై అవగాహన కల్పించిన :: డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కోమల్ల దేవేందర్ రెడ్డి.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 11**మానవ శరీరం నిర్వీర్యం కాకుండా ఉండాలంటే మోతాదు ప్రకారం, డ
శనివారం 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శనివారం హెల్త్ వీక్ 6వ రోజు సందర్భంగా తెలంగాణ ఔషధ నియంత్రణ శాఖ, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ఔషధాల దుర్వినియోగం, మత్తు పదార్థాల నివారణపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ముందుగా ములుగు ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా కలెక్టరేట్ వరకు నర్సింగ్ కాలేజీ విద్యార్థినులు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులతో కలిసి భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అవగాహన కల్పించారు.

సరైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయోటిక్స్ వాడకూడదని, దీనివల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఏర్పడి భవిష్యత్తులో మందులు పనిచేయని స్థితి వస్తుందని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

నకిలీ మందుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మందుల నాణ్యతను తనిఖీ చేయడానికి ప్యాకింగ్‌పై ఉన్న స్కాన్ చేయాలని సూచించారు. ఏదైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నంబర్: 1800-599-6969 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వీటి సరఫరా విక్రయాలపై సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు.

జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మత్తుకు బానిసైన వారి కోసం ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో 10 బెడ్లతో కూడిన డ్రగ్ అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ ని ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈ సందర్భంగా నర్సింగ్ మెడికల్ విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, డాక్టర్ జగదీశ్వర్, హాస్పిటల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ములుగు జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాపు యజమానులు, ఫార్మసిస్ట్‌లు మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఔషధాల నియంత్రణపై అవగాహన సదస్సు - పాల్గొన్న మేడ్చల్ జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్






**మేడ్చల్, 11 ఏప్రిల్ 2026 (ప్రజాబలం ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంతనింగ్ డే ను పురస్కరించుకుని కండ్లకోయలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ (AD) లక్ష్మీనారాయణ గారి ఆధ్వర్యంలో ఉదయం 8:30 గంటలకు అవగాహన ర్యాలీ ప్రారంభమైంది. అనంతరం సి.ఎం.ఆర్ ఫార్మసీ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా (AD) లక్ష్మీనారాయణ గారు ప్రసంగిస్తూ, మందుల సక్రమ వినియోగం మరియు నకిలీ ఔషధాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మౌనిక, సహజ, హేమలత, గీతాంజలి, రేష్మి గారు పాల్గొని కెమిస్టులకు దిశానిర్దేశం చేశారు. మందుల సక్రమ వినియోగం, అలవాటుగా మారే (Habit forming) మందుల నియంత్రణ, బాధ్యతాయుతమైన పంపిణీ మరియు సరైన లైసెన్సింగ్ విధానాలపై వారు అవగాహన కల్పించారు. నకిలీ మందుల నివారణ ద్వారా ప్రజలకు నాణ్యమైన ఔషధాలను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ, ప్రజారోగ్య పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రకటించారు.

# శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతిని వేడుకలు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 11** శ్రీ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలో 200 సంవత్సరాల జయంతి ఉత్సవాలను నిర్వహించింది.

ఇందులో భాగంగా శనివారం ఉదయం 10.30 గంటలకు ములుగు జిల్లా సంక్షేమ భవనంలో జయంతి వేడుకలు నిర్వహించబడినవి.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అధ్వర్యంలో నిర్వహిచడం జరిగినది జ్యోతిరావు శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే ,స్త్రి విద్య ఆవశ్యకత, కులవివక్ష, బ్రిటిష్ వలస పాలన కాలంలో ఉద్భవించిన వివిధ సామాజిక సంస్కరణలు మరియు రాజకీయ ఉద్యమాలకు భిన్నంగా, సామాజిక న్యాయం లక్ష్యంగా కొనసాగిన ప్రత్యామ్నాయ ఉద్యమాన్ని మహాత్మా జ్యోతిబా పూలే గారు "సత్యశోధక ఉద్యమం"గా తీర్చిదిద్దారని కొనియాడారు

ఈ కార్యక్రమంలో వీ.బిక్షపతి గౌడ్, జీ. రవి,ా. శ్యాం, సాగర్, వీ. సంపత్, వీ. శ్యాం, సతీష్.శ్రీకాంత్ గౌడ్, మరియు బిసి కార్యాలయ సిబ్బంది మరియు . బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు మొగిలి సరిత , మానస, రేణుక, సాడలు, కుమారస్వామి, జు.ప్రతాప్, జి.గోపాల్ చారి ,రత్నాకర్. నాలుగవ తరగతుల ఉద్యోగులు , విలేకరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా వె.బ.త.అభివృద్ధి అధికారి
ములుగు జిల్లా .

# మృతిరాలు కుటుంబానికి బి ఆర్ ఎస్,పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**వికారి నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన తలారి నర్సిములు గారి తల్లి తలారి లక్మమ్మ ఆకస్మికంగా మరణించడం జరిగిందిఇట్టి విషయం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అంత్యక్రియల కొరకు మృత్యునీ కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపడంతో పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిర అశోక్, మాజీ ఉప సర్పంచ్ మొయిజ్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్ల ముస,లి అశోక్ మాజీ ఎంపీటీసీ రవి మరియు బి ఆర్ ఎస్ నాయకులు సునీల్, మాజీఉపసర్పంచ్,బషీర్ ,జోగిని గోపాల్, పెద్దోళ్ల పాపయ్య ,బిసి రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు సిరిపురం రవి, వన్మాలి నారాయణ,అశోక్ ,రమేష్, నాగేష్ ,నర్సిములు, జంషాద్ పూర్ మల్లేశం ,పుల్లయ్యవాండ్ల ఈశ్వరాయ, తదితరులు మృత్యురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహకారం అందించారు

# కళ్ళు తెరిచిన మున్సిపల్ అధికారులు






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 11 ఏప్రియల్ 2026**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ప్రభుత్వ నిర్ణయము మేరకు, సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కమిషనర్ హేమంత్ మరియు నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణ మోహన్ ఆధ్వర్యములో 20 బృందాల మునిసిపల్ అధికారులు మరియు సిబ్బంది సహకారముతో 16 జె.సి.బీ వాహనాలతో నార్సింగి సర్కిల్ పరిధిలోనీ మణికొండ, నెక్నంపూర్ డివిజన్ లలో ఫుట్ పాత్ ఆక్రమణలపై ఉక్కు పాదం మోపడం, పనిలో పనిగా పార్లమెంటు చట్టాన్ని, తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ ఆర్డర్ ను తుంగలో త్రొక్కి, అతిక్రమించి వీధి వ్యాపారులపై జులుం చేస్తు నిత్యవసర వస్తువులు, కూరగాయలను కూడా అమ్మకుండా చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించడం ఎంతవరకు సమంజసం అని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు అధికారులను నిలదీస్తున్నారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో ఈ విషయమై వీధి వ్యాపారస్తుల వద్ద తాయి బజార్ పేరిట డబ్బులు వసూలు చేయ వద్దని తెలంగాణ రాష్ట్ర అత్యుత్తమ న్యాయ స్థానమును ఆశ్రయించగా అందుకు అనుగుణంగా ముందుకు సాగడం జరిగినదని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు తెలియ జేసినారు. వీధి వ్యాపారస్తుల మరియు స్థానిక ప్రజల మేలు కోరి పలుమార్లు సమీకృత సమగ్ర మార్కెట్ కట్టాలని, అంతవరకు కనీసం వీధి వ్యాపారస్తుల అమ్మకపు వస్తువుల విక్రయ ప్రాంతం వెండింగ్ జోన్ లను ఏర్పాటు చేయాలని పలు మార్లు సంబంధిత అధికారులకు పిర్యాదు చేసినను స్పందన కరువైనదనీ ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు దుయ్యబట్టారు. అసలు విషయానికి వస్తే గత మణికొండ మునిసిపల్ కౌన్సిల్ పాలకుల నిర్ణయాలని అప్పటి అధికారులు తూచా తప్పకుండా అమలు పరచడం వలన ఈ దుస్తితి ఏర్పడిందని అప్పుడేమో ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండి ప్రజలకు ఇబ్బందికరం అవుతుందని తెలిసినను తమాషా చూస్తూ ప్రోత్సహించి నారని, ఇప్పుడు కండ్లు తెరిచి ప్రజా సంక్షేమ కార్యక్రమము పేరుతో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తున్నారని, ఇబ్బందులకు గురి అయిన వ్యాపారస్తులు మాట మాత్రంగా తొలగించే ముందు మాకు తెలియ పరస్తూ కాస్త సమయం ఇస్తే మేమే స్వచందముగా మాకు సంబంధించిన విలువైన సైన్ బోర్డు లను తొలగించే వారమని తమ ఆవేదనను వ్యక్త పరిచడమైనది. ఇకపోతే పనిలో పనిగా ఔటర్ రింగ్ రోడ్డు అపర్ణా జెనాన్ నుండి మర్రిచెట్టు వరకు బుల్కాపూర్ నాలా కబ్జా చేస్తూ కట్టిన కట్టడాలను కూడా తొలగిస్తే బాగుండేదని కూడా ప్రజానీకం తమ అభిప్రాయాలను తెలియ చేస్తున్నారు.

# నెక్నంపూర్ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 11 ఏప్రియల్ 2026**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ నెక్నంపూర్ డివిజన్ 128 మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా డాక్టర్ ప్రభావతిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బెల్లీ స్వర్ణ ఆదేశానుసారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెసు పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీజ్యోతి పమెన శుక్రవారం రోజున రాజేందర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు పుట్ట రమాదేవి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఇందిరాల సమక్షంలో నియామక పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భముగా పార్టీ అగ్ర నాయకులు తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమ పథకాలను సక్రమంగా అధికారులు అమలు చేయడనికి తన వంతుకృషి చేస్తానని, ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధికి తన వంతుగా కృషిచేస్తానని, కార్యకర్తల సహకారంతో పార్టీ పెద్దలు తలపెట్టిన ప్రతి కార్యక్రమములో ముందుంటానని ప్రభావతి తెలియ జేసినారు.

# రామంతపూర్‌లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని రామంతపూర్ మెయిన్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల్ నియోజకవర్గం కరిపే శంకర్ వంజరి గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్న మహమ్మద్ తాఫీక్, జలీల్ పాషా, శ్రవణ్ రెడ్డి, అరుణ్, గణేష్ నాయక్, విజయ్ కుమార్, మహ్మద్ రఫీ, మల్లు నాయక్, బాలయ్య, మురళి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొనడం జరిగింది.

# ఐఎఫ్‌హెచ్‌ఈలో 1వ ఐసీఎఫ్ఏఐ ఇంట్రా ట్రయల్ అడ్వకసీ పోటీలు 2026 ఘనంగా ప్రారంభం



**హైదరాబాద్, ఏప్రిల్ 11, 2026 (ప్రజాబలం ప్రతినిధి)** ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, ఐఎఫ్‌హెచ్‌ఈ హైదరాబాద్‌లో 1వ ఐసీఎఫ్ఏఐ ఇంట్రా ట్రయల్ అడ్వకసీ పోటీలు 2026 ఘనంగా ప్రారంభమయ్యాయి. భవిష్యత్ న్యాయవాదులుగా ఎదగాలనుకునే న్యాయ విద్యార్థుల్లో వాదన, కోర్టు నైపుణ్యాలు, న్యాయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఈ ప్రతిష్ఠాత్మక వేదికను ఏర్పాటు చేశారు.

రెండు రోజుల పాటు జరుగనున్న ఈ పోటీలలో న్యాయ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ, కోర్టు వాతావరణాన్ని ప్రతిబింబించే మాక్ ట్రయల్స్‌లో తమ న్యాయ వాదన, సాక్షుల విచారణ, వాదనా పటిమ మరియు కోర్టు నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు.



ప్రారంభ కార్యక్రమానికి ప్రొఫ్. (డా.) పూజారి రవిశేఖర రాజు, డైరెక్టర్, ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ మరియు ప్రొఫ్. (డా.) వై. ప్రతాప్ రెడ్డి, డీన్, ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భవిష్యత్ న్యాయవాదులుగా ఎదగడానికి ప్రాక్టికల్ లీగల్ ట్రైనింగ్ ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డా. సయన్ దాస్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ మాట్లాడుతూ, ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ తొలిసారిగా ఇంట్రా ట్రయల్ అడ్వకసీ పోటీలను నిర్వహిస్తోందని, న్యాయ విద్యార్థులకు ప్రత్యక్ష కోర్టు అనుభవాన్ని కల్పించి వారి వాదనా నైపుణ్యాలను మెరుగుపరచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.

శుభమ్ ప్రకాష్ సింగ్, ఈవెంట్ కన్వీనర్ మాట్లాడుతూ, ఇలాంటి అకడమిక్ మరియు ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు నిరంతర మద్దతు అందిస్తున్న ఐఎఫ్‌హెచ్‌ఈ మేనేజ్‌మెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం డా. ఎ. అరుణ్ కుమార్, అసిస్టెంట్ డీన్ (స్టూడెంట్ ఆక్టివిటీస్) మార్గదర్శకత్వంలో, మ్యూట్ కోర్ట్ సొసైటీ మరియు ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ల సహకారంతో నిర్వహించబడుతోంది. ఈ పోటీలలో ప్రిలిమినరీ రౌండ్స్, క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్ మరియు ఫైనల్స్ నిర్వహించబడతాయి. ఇందులో పాల్గొనే విద్యార్థులు విశిష్ట న్యాయనిపుణులు మరియు న్యాయమూర్తుల సమక్షంలో తమ వాదనా ప్రతిభను ప్రదర్శించనున్నారు. విజేతలకు ఏప్రిల్ 12, 2026న జరిగే వాలెడిక్టరీ కార్యక్రమంలో ట్రోఫీలు, ప్రతిభా సర్టిఫికెట్లు మరియు నగదు బహుమతులు అందజేయబడతాయి. పోటీల ప్రారంభోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో ముగియగా, రాబోయే రౌండ్లలో తమ ప్రతిభను చాటేందుకు పాల్గొనే విద్యార్థులు ఆసక్తిగా సిద్ధమయ్యారు.

# గోపులారం మాజీ ఎంపిటిసి పాండు తమ్ముని హల్దీ ఫంక్షన్ లో పాల్గొన్న యువ నాయకుడు మహేందర్



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** గోపులారం గ్రామంలో మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ పాండు తమ్ముని హల్దీ ఫంక్షన్లో పాల్గొన్న యువ కిరణాలు యువ నాయకుడు మహేందర్ స్నేహితులతో కలిసి హల్ది ఫంక్షన్లో సంతోషంగా ఆర్భాటంగా ఉల్లాసంగా ఎంతో ఆనందాన్ని హల్దీ ఫంక్షన్లో ఆస్వాదించినట్లు తెలిపారు ఐదు రోజుల పెళ్లి ముచ్చటైన పెళ్లి మూడుముళ్ల బంధం ఏడడుగుల జన్మజన్మ ల సంబంధం మా స్నేహితుడు రాజు పెళ్లి నేడు ఆకాశ వాకిళ్లు విప్పి పట్టజాలనంత విస్తారమైన దీవెనలతో పార్వతి పరమేశ్వరుల కృప ఆశీర్వాదలు మెండుగా దయచేసి పెళ్లి కార్యంలో అన్ని కార్యక్రమాలు సజావుగా జరిగే అంగరంగ వైభవంగా పెళ్లి కార్యాన్ని వేదమంత్రాల సాక్షిగా పురోహితుల ఆశీర్వాదాలు పెద్దల ఆశీర్వాదాలు తల్లిదండ్రుల ఆశీర్వాదాలు రక్తసంబంధీకుల ఆశీర్వాదాలు కుటుంబ సభ్యుల ఆశీర్వాదాలు శ్రేయోభిలాషుల ఆశీర్వాదాలు స్నేహితుల ఆశీర్వాదాలు మెండుగా నవ దంపతులు సిద్ధపడుతున్న రాజు రాజు సతీమణిని అందరూ వచ్చి అక్షింతలతో ఆశీర్వదించాలని యువ నాయకుడు మహేందర్ సంతోషం వ్యక్తపరిచారు

# భక్తి శ్రద్ధలతో శ్రీశనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు...




శ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్రమాసం మాసం కృష్ణ పక్షం నవమి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# వికారాబాద్ బాలికల డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సంబరాలు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ బాలికల డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సంబరాలు జరుపుకున్నట్టు తెలిపారు వేడుకోలు సంబరాల్లో ప్రథమ సంవత్సరము ద్వితీయ సంవత్సరము విద్యార్థులు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఫేర్వెల్ విందు ఏర్పాటు చేసి అందరూ విద్యార్థులు చక్కగా ముస్తాబై కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు మూడు సంవత్సరాలు అందరితో కలిసిమెలిసీ ఒకే కళాశాలలో విద్యాభ్యాసం చేస్తూ ఎక్కడెక్కడో గ్రామాల నుండి వచ్చి చదువుల తల్లి సరస్వతి నిలయం డిగ్రీ కళాశాలలో మూడు సంవత్సరాలు ఎంతో ప్రేమగా అన్యోన్యంగా సంతోషంగా మూడు సంవత్సరాలు గడిచిపోవడం ఒకరకంగా సంతోషంగా ఉంది ఒకరకంగా బాధగా ఉందని ఫైనల్ ఇయర్ విద్యార్థులు తెలిపారు మూడు సంవత్సరాలు స్నేహితులు గా కలిసిమెలిసి ఉండి ఈ సంవత్సరము అందరూ పై చదువుల నిమిత్తము విడిపోవడం చాలా బాధాకరంగా ఉందని తెలిపారు ఫస్ట్ ఇయర్ సిస్టర్స్ సెకండ్ ఇయర్ సిస్టర్స్ చాలా చక్కగా చదువుకొని మన డిగ్రీ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు మన డిగ్రీ కళాశాల అధ్యాపకులకు తల్లిదండ్రులకు గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారుఉదయం లేవగానే ఒకరిని ఒకరు



చూసుకుంటూ చిరునవ్వుతో పలకరిస్తూ ఎంతో ఆప్యాయంగా ఉండే స్నేహితులం కొద్ది రోజుల్లో ఎవరి స్వస్థలాలకు వారు వెళ్లిపోవడం సర్వసాధారణం కానీ దినం దినం గుర్తుకు వస్తూనే ఉంటారు ఒకరితో ఒకరు కలిసి ఉన్న స్నేహం మధుర జ్ఞాపకాలు గుర్తుకొస్తూనే ఉంటాయని విద్యార్థులు తెలిపారు చదువుల తల్లి సరస్వతి నిలయం మా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ , టీచర్స్, ఎంతో మంచి విధేయత వినయము గల అధ్యాపకులు మాకు చక్కటి క్రమశిక్షణ విద్య బోధించినటువంటి టీచర్స్ లకి మా ఫైనల్ ఇయర్ విద్యార్థుల తరపున ప్రత్యేకంగా వారు మాపైన చూపిన ప్రేమను బట్టి టీచర్స్ బృందానికి ఫైనల్ ఇయర్

# హెచ్‌ఏఎల్ ఓబీసీ అధ్యక్షుడు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు



**కూకట్పల్లి (ప్రజాబలం ) ఏప్రిల్ 11:** సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల సాధికారత కోసం, మహిళా విద్య కోసం జీవితాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని హెచ్‌ఏఎల్ ( హెచ్ ఏ ఎల్ ) యాక్సెసరీస్ విభాగం సీఈఓ సత్యనారాయణ కొనియాడారు. శనివారం హెచ్‌ఏఎల్ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు సంఘం అధ్యక్షుడు రవికుమార్ ముదిరాజ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్‌ఏఎల్ యాక్సెసరీస్ విభాగం సీఈఓ సత్యనారాయణ హాజరుకాగా, అతిథులుగా హైదరాబాద్ అవినిక్స్ ఈడీ రామ్మోహన్ రావు, సిఓపి చీఫ్ మురళీకృష్ణ, లైసన్ ఆఫీసర్ శ్రీహరి రావు విచ్చేశారు. వారు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.

మహిళా సాధికారతకు పూలే స్ఫూర్తి ఈ సందర్భంగా సీఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న హక్కులు ఎందరో మహనీయుల పోరాట ఫలితమని గుర్తుచేశారు. "దేశంలో అణచివేతకు గురవుతున్న మహిళలకు అక్షర జ్ఞానాన్ని అందించి, వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత పూలేకే దక్కుతుంది. ఆయన ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం, అని పేర్కొన్నారు.

ప్రభుత్వానికి ఓబీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి

కార్యక్రమంలో ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి ముదిరాజ్ మాట్లాడుతూ ఓబీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కింది డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఇందులో భాగంగా ఓబీసీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను పూర్తిగా ఎత్తివేయాలి, ఎన్సీఎల్ ( ఎన్సీఎల్ ) సర్టిఫికేట్ పొందడానికి వార్షిక ఆదాయ పరిమితిని ?15 లక్షలకు పెంచాలి, ఓబీసీల సంక్షేమం కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఓబీసీ అభ్యర్థులకు వయో పరిమితిని 5 ఏళ్లకు సడలించాలని కోరారు .

ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు వెంకటాద్రి, ఆర్. వెంగళ్ రావు, కర్క నాగరాజ్, జీవన్, శ్రీనివాస్ బాబు, విజయ్ ప్రసాద్‌తో పాటు ఓబీసీ ఆఫీస్ బేరర్లు మధు సూధన్, చలం, కేవీ రవికుమార్, చంద్రశేఖర్, భూపాల్, భాగ్య లక్ష్మి, సాయికుమార్ గౌలికర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com